Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారము

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 212 విశాఖపట్నం, 04 జూన్ 2023 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

సిగ్నల్ లోపం కారణంగా మూడు రైళ్లకు ప్రమాదం

300 మందికి పైగా మృతి

భువనేశ్వర్, (విశాఖ సమాచారమ్): ఒడిస్సా రాష్ట్రంలోని బాలేశ్వర్ సమీపంలో శుక్రవారం రాత్రి కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ సిగ్నల్ లోపం కారణంగా లూప్‌లైన్‌లోకి మారి అక్కడి ఆగి ఉన్న గూడ్సు రైలును బలంగా ఢీకొని పట్టాలపై అడ్డంగా పడి ఉన్న కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ బోగీలను ఢీకొనడంతో మరింత పెద్ద ప్రమాదం సంభవించింది. ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థ అకస్మాత్తుగా పనిచేయకపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక అంచనాగా తెలుస్తోంది.

శుక్రవారం రాత్రి సుమారు 7 గంటల సమయంలో ఈ ప్రమాదం సంభవించిన కారణంగా అక్కడ సహాయక చర్యలు చేపట్టేందుకు కష్టమైనప్పటికీ రైల్వే అధికారులు, సిబ్బంది, స్థానికులు స్వల్పకాలంలోనే చేరుకొని చాలామంది ప్రాణాలు కాపాడారు. అయినప్పటికీ అప్పటికప్పుడే ప్రమాద స్థలిలో సుమారు 300 మంది మృతదేహాలను అధికారులు, సహాయక సిబ్బంది కనుగొన్నారు. వీరందరినీ గుర్తించేందుకు శనివారం ఉదయం నుండి ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

ఈ ప్రమాదంలో

మిగతా 2లో

రాజుపాలెంలో చిన జీయర్ స్వామి చేతుల మీదుగా పలు ఆవిష్కరణలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలం లోని రాజుపాలెం గ్రామంలో కొలువైన శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయం లో శ్రీ మహాలక్ష్మి సమేత వైకుంఠ నారాయణ విగ్రహ ఆవిష్కరణ, శ్రీ వెంకటేశ్వర లక్ష్మీనారాయణ సమేత ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన, అవంతి ఆనంద నిలయం, పాలూరు సూర్య ప్రకాష్ ఫంక్షన్ హాల్ శనివారం త్రిదండి శ్రీ చిన్న జీయర్ స్వామి అమృత హస్తాలతో ఆవిష్కరణ మహోత్సవం ఘనంగా జరిగింది.కొండపై ఆలయానికి విచ్చేసిన స్వామిని ఆలయ చైర్మన్ కొణతాల బాబురావు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చిన్న జీయర్ స్వామి భక్తులను ఉద్దేశించి ప్రవచనాలు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పరిశ్రమ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎంపీపీ గొర్లి సూరిబాబు, స్వామివారి ఆశీర్వచనం తీసుకున్నారు. విగ్రహ లు రూపొందించిన శిల్పులు విల్లూరి పరమేష్, రమేష్, గోపి, లను స్వామి జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు. అలాగే చిన జీయర్ స్వామి వారు ఆలయ చైర్మన్ కొణతాలబాబురావును బంగారు కంకణంతో సత్కరించారు. ఆలయ కమిటీ భారీ ఎత్తునఅన్న సమారాధన నిర్వహించారు . కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి గొల్లవిల్లి రామకోటేశ్వరరావు(నేవి) కోశాధికారి గొల్లవిల్లి రామకృష్ణ ప్రసాద్ (బుజ్జి), గొల్లబిల్లి నర్సింగరావు, బండారు వెంకటరమణ, గొల్లవిల్లి చిరంజీవి, గొల్లవిల్లి రామకోటి (సిఎస్), గోపిశెట్టి పరహాలు,దేవస్థానం కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

రైలు ప్రయాణీకులకు రెడ్‌క్రాస్ సేవలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కోరమాండల్ మరియు యశ్వంత్‌పూర్ రైళ్ల ప్రమాదం సందర్భంగా పలు రైళ్లు విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో నిలిచిపోయి ప్రయాణీకులు అనేక రకాలుగా ఇబ్బందులకు గురయ్యారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ శివనాగేంద్రరెడ్డి, కార్యదర్శి రవికుమార్, పీఆర్వో కె.ఎల్.రావ్ తదితరులు తమ వాలంటీర్లతో కలిసి విశాఖపట్నంలో నిలిచిపోయిన రైళ్లలో ఉన్న ప్రయాణీకులకు మజ్జిగ, బిస్కెట్లు, మంచినీరు, బన్‌లు, నొప్పి నివారణ మాత్రలు, స్వ్రేలు, జ్వరం మందులు వగైరాలను పంచడమే కాకుండా ఇవే పదార్థాలను ప్రమాద స్థలి నుండి విశాఖకు చేరుకున్న బాధితులకు కూడా అందజేశారు.

ఒడిశా రైలు ప్రమాదం.. కోరమాండల్‌లోని 316 మంది ఏపీ ప్రయాణికులు సురక్షితం

ఒడిశాలోని బాలేశ్వర్ జిల్లాలో జరిగిన ఘోర రైలు ప్రమాదం యావత్ దేశాన్ని తీవ్రంగా కలచివేసింది. ప్రమాదం ఎలా జరిగిందన్న దానిపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. మూడు రైళ్లు ఎలా ఢీకొన్నాయనే దానిపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రైల్వే అధికారులు మాత్రం సిగ్నల్ లోపం కారణంగా కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ గూడ్సు రైలు ఆగి ఉన్న లూప్‌లైన్‌లోకి వెళ్లడం వల్లే ఘోరం జరిగిందని ప్రాథమిక దర్యాప్తులో తేల్చారు. ఈ దుర్ఘటనపై రైల్వే

కన్సల్టేటివ్ కమిటీ మాజీ సభ్యులు ఉప్పులూరి శశిధర్ తన అభిప్రాయాన్ని వెల్లడించారు.

రైల్వే వ్యవస్థను నాశనం చేసేశారు: లాలూ ప్రసాద్ యాదవ్

ఒడిశా రైలు

మిగతా 2లో

రైలు ప్రమాదం.. సాంకేతిక లోపమా..?మానవ తప్పిదమా?

ఒడిశాలోని బాలేశ్వర్ జిల్లాలో మూడు రైళ్లు ఒకదానితో ఒకటి ఢీకొన్న ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. దశాబ్ద కాలంలోనే అత్యంత భారీ ప్రాణ నష్టాన్ని మిగిల్చిన ఈ దుర్ఘటనలో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సాంకేతిక పరమైన సమస్యనా? లేదా నిర్వహణ లోపం వల్ల ఈ ప్రమాదం జరిగిందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

రెండు ప్రయాణికుల రైళ్లు, ఒక గూడ్స్ రైలు వెనువెంటనే ఢీకొనడంతో ప్రమాద తీవ్రత భారీగా ఉంది. అయితే, ప్రమాదం ఎలా జరిగిందన్న దానిపై భిన్నమైన కథనాలు వెలువడుతున్నాయి. తొలుత బెంగళూరు-హావ్‌డా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పి పక్క ట్రాక్‌పై పడగా దానిని పాలిమార్-చెన్నై సెంట్రల్ కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ఢీకొట్టిందని స్థానిక అధికారులు చెబుతున్నారు. ఆ తర్వాత కోరమాండల్

మిగతా 2లో

కవచ్ ఉంటే.. భారీ నష్టం తప్పేదేమో..!

రైలు ప్రమాదాలను నివారించేందుకు రైల్వే శాఖ దేశవ్యాప్తంగా 'కవచ్' పేరుతో యాంటీ కొలిజన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొస్తోంది. రెడ్ (డేంజర్) సిగ్నల్‌ను పట్టించుకోకుండా లోకో పైలట్ అలాగే రైలును తీసుకెళుతుంటే.. ఈ కవచ్ వ్యవస్థతో ఆటోమెటిగ్గా బ్రేకులు పడతాయి. పట్టాలు బాగా లేనప్పుడు, ఇతర సాంకేతిక సమస్యలు తలెత్తినప్పుడు, ఎదురెదురుగా రైళ్లు వస్తున్నప్పుడు గుర్తించి ఇది ఆపుతుంది. దీంతో రైళ్లు ఢీకొనే ప్రమాదాలను నిలువరించొచ్చు. అయితే ప్రస్తుతం ఈ కవచ్ వ్యవస్థ దేశంలో కొన్ని మార్గాల్లోనే అందుబాటులోకి వచ్చింది. తాజాగా ప్రమాదం జరిగిన మార్గంలో ఈ కవచ్ వ్యవస్థను ఇంకా తీసుకురాలేదని రైల్వే అధికార ప్రతినిధి అమితాభ్ శర్మ వెల్లడించారు.

వారాహి యాత్రపై ఎన్నో ప్రశ్నలు : జనసేన సమాధానాలు

ఏపీలో వచ్చే ఏడాది ఎన్నికలకు రంగం సిద్ధమవుతున్న నేపథ్యంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తన వారాహిని బయటికి తీస్తున్నారు. ఈ నెల 14 నుంచి గోదావరి జిల్లాల నుంచి వారాహిలో టూర్ ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. అయితే జనసేన ప్రకటన తర్వాత పవన్ టూర్ గోదావరి జిల్లాల నుంచే ఎందుకు ప్రారంభమవుతోంది ? అలాగే ఈ టూర్ నిరంతరాయంగా కొనసాగుతుందా ? దీనికయ్యే ఖర్చును ఎవరు భరిస్తున్నారు ? పవన్ తిరిగి షూటింగ్స్ కు వెళ్లిపోతారా ? వంటి ఎన్నో ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వీటిపై జనసేన నేతలు క్లారిటీ ఇచ్చారు.

పవన్ కళ్యాణ్ వారాహి యాత్రను గోదావరి జిల్లాల నుంచే ప్రారంభించడం ఎందుకన్న ప్రశ్నను అధికార వైసీపీ నేతలు సందిస్తున్నారు. దీంతో జనసేన నేతలు దీనిపై స్పందించారు. జనసేన పార్టీని బలోపేతం చేసుకునేందుకే పవన్ ఈ టూర్ ను తమకు కచ్చితంగా అండగా నిలుస్తాయని భావిస్తున్న గోదావరి జిల్లాల నుంచే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఆ తర్వాత క్రమంగా మిగతా జిల్లాల్లోనూ టూర్ కొనసాగనుంది.

మరోవైపు పవన్ కళ్యాణ్ వారాహి యాత్రకు నిధులు ఎవరు సమకూర్చుస్తున్నారనే ప్రశ్నలు కూడా తలెత్తాయి. దీనిపై జనసేన నేత నాదెండ్ల మనోహర్ స్పందిస్తూ పవన్ కళ్యాణ్ సినిమాల షూటింగ్స్ ద్వారా వచ్చే డబ్బులతోనే ఈ యాత్ర చేపడుతున్నట్లు క్లారిటీ ఇచ్చారు. అలాగే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న జనసైనికులు చేస్తున్న సాయంతో ఈ యాత్ర

మిగతా 2లో



(మొదటి పేజీ తరువాయిలు)
సిగ్నల్ లోపం కారణంగా మూడు రైళ్లకు ప్రమాదం

దాదాపు 1500 మందికి గాయాలు కాగా వారందరికి సమీప ఆసుపత్రులలో చికిత్సలు అందిస్తున్నారు. ఒడిస్సా రాష్ట్రానికి చెందిన వందలాది మంది యువకులు ఈ సందర్భంగా స్వచ్ఛందంగా రక్తదానం చేయడం ప్రారంభించారు. దాదాపు 500 మందికి పైగా ప్రయాణీకులకు రక్తం అవసరమైనట్లు, వీరి రక్తదానంతో వారి ప్రాణాలు కాపాడగలిగినట్లు ఆసుపత్రి సిబ్బంది తెలియజేశారు.

ఒడిశా రైలు ప్రమాదం.. కోరమాండల్‌లోని 316 మంది ఏపీ ప్రయాణికులు సురక్షితం

ప్రమాద ఘటనపై రైల్వేశాఖ మాజీ మంత్రి లాలూప్రసాద్ యాదవ్ స్పందించారు. ఈ దుర్ఘటనపై అత్యున్నత స్థాయి దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. బాజపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైల్వే వ్యవస్థను నాశనమైందని విమర్శించారు.

కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌లో 267 మంది ఏపీ ప్రయాణికులు సురక్షితం

కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణించిన ఏపీవారిలో 267 మంది సురక్షితంగా బయటపడినట్లు అధికారులు వెల్లడించారు. 20 మందికి స్వల్ప గాయాలయ్యాయి. 113 మంది ఫోన్లు స్విచ్ఛాఫ్ వస్తోంది. మరోవైపు హవ్‌డాలో ప్రయాణించిన ఏపీ వారిలో 49 మంది సురక్షితంగా బయటపడ్డారు. ఇద్దరికి స్వల్పగాయాలయ్యాయి. 28 మంది ఫోన్లు స్విచ్ఛాఫ్ వస్తున్నాయి.

సాయం చేసేందుకు ఎంపీలంతా కలిసి రావాలి: వరుణ్ గాంధీ

ఒడిశా రైలు ప్రమాద బాధిత కుటుంబాలకు సాయం చేసేందుకు ఎంపీలంతా కలిసి రావాలని భాజపా ఎంపీ వరుణ్ గాంధీ కోరారు. వేతనంగా వచ్చే దాంట్లో కొంతభాగం బాధిత కుటుంబాలకు సాయంగా అందిస్తామని పిలుపునిస్తూ ట్వీట్ చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు.

కారకులను కఠినంగా శిక్షిస్తాం: మోదీ

ఒడిశాలో రైలు ప్రమాద ఘటనా స్థలాన్ని ప్రధాని మోదీ పరిశీలించారు. అనంతరం కటక్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ దుర్ఘటనకు కారణమైన వారిని కఠినంగా శిక్షిస్తామన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

250 మంది ప్రయాణికులతో చెన్నైకి ప్రత్యేకరైలు

ఒడిశా రైలు ప్రమాద ఘటనలో క్షేమంగా బయటపడిన 250 మంది ప్రయాణికులను ప్రత్యేక రైలులో చెన్నై తరలిస్తున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. రైలు నెంబర్ P/13671 రైలు భద్రక్ స్టేషన్ నుంచి బయల్దేరి.. బహనాగలో ప్రయాణికులను ఎక్కించుకొని.. ఇవాళ రాత్రి 9.30కి విజయవాడ చేరుకుంటుందని తెలిపారు.

ట్రాక్ నిర్వహణ, భద్రతా లోపాలే ప్రమాదానికి కారణం కావొచ్చు: శశిధర్

ట్రాక్ నిర్వహణ, భద్రతా లోపాలే ఒడిశాలో రైలు ప్రమాదానికి కారణం కావొచ్చని రైల్వే కన్సల్టేటివ్ కమిటి మాజీ సభ్యులు ఉప్పులూరి శశిధర్ అభిప్రాయపడ్డారు. మూడు రైళ్లు ఒకేసారి ప్రమాదానికి గురవడం గతంలో జరగలేదన్నారు.

రైలు ప్రమాదం.. సాంకేతిక లోపమా..?మానవ తప్పిదమా?

కోచ్‌లను పక్కనున్న ట్రాక్‌పై దూసుకొచ్చిన గూడ్సు రైలు ఢీకొన్నట్లు పేర్కొన్నారు. అయితే, రైల్వే అధికార ప్రతినిధి అమితాబ్ శర్మ కథనం మాత్రం మరోలా ఉండటం గమనార్హం. తొలుత కోరమాండల్ ఎక్స్‌ప్రెస్.. నిలిచి ఉంచిన గూడ్స్ రైలును ఢీకొట్టి పట్టాలు తప్పిందని, వాటి బోగీలను బెంగళూరు-హవ్‌డా సూపర్‌ఫాస్ట్ రైలు ఢీకొన్నట్లు ఆయన చెప్పారు. దీంతో ప్రమాదంపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

రైల్వే అధికారి చెప్పిందే నిజమైతే.. గూడ్స్ రైలు ఉన్న ట్రాక్‌పైకి కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌ను ఎలా అనుమతించారనే ప్రశ్న తలెత్తుతోంది. సిగ్నల్ వ్యవస్థలో లోపం కారణంగా ఈ తప్పిదం జరిగి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ఈ సమాచార లోపం సాంకేతిక సమస్యతో జరిగిందా? లేదా మానవ తప్పిదమా?అనేది తెలియాల్సి ఉంది.

ఈ ప్రమాదంపై ప్రతిపక్ష పార్టీల నేతలు కూడా ఇదే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. "సిగ్నలింగ్ వ్యవస్థ విఫలం కావడం వల్లే ప్రమాదం జరిగిందంటే నమ్మలేకపోతున్నాం. దీని వెనుక ఇంకేమైనా కారణముందా?" అని టీఎంసీ నేత ఆరోపించారు. అత్యంత రద్దీగా ఉండే ఈ మార్గంలో 'కవచ్' వ్యవస్థను ఎందుకు ఏర్పాటు చేయలేకపోయారని పలువురు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు ఘటనపై ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించినట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.

వారాహి యాత్రపై ఎన్నో ప్రశ్నలు : జనసేన సమాధానాలు

కొనసాగనున్నట్లు పరోక్షంగా వెల్లడించారు. దీంతో వారాహి యాత్ర పూర్తిగా పవన్, జనసైనికుల సాయంతోనే కొనసాగనుందని తేలిపాయింది.

అలాగే పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర ఈ నెల 14న ప్రారంభమైన తర్వాత తిరిగి ఆయన సినిమా షూటింగ్స్ కు వెళ్లిపోతారా అన్న ప్రశ్నలు వినిపించాయి. దీనిపై స్పందించిన నాదెండ్ల మనోహర్ పవన్ కళ్యాణ్ సందర్భం వచ్చినప్పుడు పూర్తి సమయం రాష్ట్ర ప్రజలు, రాష్ట్రాభివృద్ధిపై కేటాయిస్తారని వెల్లడించారు. తద్వారా ప్రస్తుతం పూర్తి సమయం కేటాయించడం కష్టమనే సంకేతాలు ఇచ్చేశారు. కానీ రాజకీయాన్ని పక్కనబెట్టి షూటింగ్స్ చేసుకునే ఉద్దేశం లేదని, అవసరమైతే షూటింగ్స్ కోసం ఇచ్చిన కమిట్ మెంట్స్ పక్కనబెట్టి అయినా ముందుకు సాగుతారన్నారు.

మరోవైపు జనసేన పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోపైనా చర్చ జరుగుతోంది. ఇప్పటికే టీడీపీ మినీ మ్యానిఫెస్టో రిలీజ్ చేసిన నేపథ్యంలో దసరాకు పూర్తి స్థాయి మ్యానిఫెస్టో విడుదల చేస్తారని తెలుస్తోంది. దీంతో జనసేన మ్యానిఫెస్టో ఎప్పుడన్న చర్చ మొదలైంది. దీనిపై స్పందించిన జనసేన నేత నాదెండ్ల మనోహర్.. ఎన్నికల సమయంలోనే మ్యానిఫెస్టో విడుదల చేస్తామని వెల్లడించారు.

లాల్ బహుదూర్ శాస్త్రీ లేరు...ఆ కాలమూ కాదు !

రైల్వేస్ లో ప్రమాదాలు అన్నవి ఎప్పటి నుంచో ఉన్నాయి. అయితే అవి గత కొంతకాలంగా తగ్గుముఖం పట్టాయని ప్రభుత్వాలు చెప్పుకొస్తున్నాయి. టెక్నాలజీతో ప్రమాదాలను అరికడుతున్నామని కూడా పేర్కొంటున్నారు. ఎక్కడో జపాన్ సహా ఇతర దేశాలలో నడిచే స్పీడ్ రైళ్ళు కూడా భారతదేశంలో పరుగులు పెడుతూండడం చూసి సవశకం వచ్చేసింది అని అంతా అనుకుంటున్న నేపథ్యం ఉంది.

ఇక మోదీ ప్రభుత్వం వందేభారత్ రైళ్లను దేశంలో ప్రవేశపెడుతూ భారతీయ రైల్వేలో అద్భుతాలను సృష్టిస్తున్నామని చెప్పుకోవడం జరుగుతోంది. ఇంతలా జరుగుతున్న నేపథ్యంలో ఒడిషాలో కోరమాండల్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ ఘోర ప్రమాదం మొత్తం దేశాన్ని కాదు ప్రపంచాన్ని పణికించింది. మూడు వందలకు పైగా ప్రయాణీకులు అసువులు బాసారు అన్నది తెలుస్తున్న సమాచారం.

మరి ఇంతటి ఘోరమైన రైల్ ప్రమాదానికి బాధ్యత ఎవరు వహిస్తారు. ఈ తప్పిదానికి తక్షణ బాధ్యులు అంటూ ఎవరైనా ఉన్నారా అంటే జవాబు అయితే లేదు. కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ అయితే ఆ దిశగా ఆలోచన చేసేదే లేదు అని అంటున్నారు.

ఇక కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి ఇది ఎన్నికల ఏడాది. దాంతో ఇంతటి ఘోరమైన బాధ్యతను తమ భుజాల మీదకు ఎత్తుకునే దుస్సాహసం చేసే ప్రసక్తి లేదనే అంటున్నారు.

నిజానికి రైల్వే శాఖలో ఏ ప్రమాదం జరిగినా బాధ్యత వహించడం అన్న మంచి సంప్రదాయాన్ని ఇప్పటికి ఏడు దశాబ్దాల క్రితం లాల్ బహుదూర్ శాస్త్రి నెలకొల్పారు. ఆయన ఒకసారి కాదు రెండు సార్లు తన మంత్రి పదవికి రాజీనామా చేశారు అని చరిత్ర చెబుతోంది. 1956 ఆగస్టులో మహబూబ్ నగర్ జిల్లాలో పెద్ద రైలు ప్రమాదం జరిగింది. ఆ ప్రమాదంలో 122 మంది మరణించారు. అంతే శాస్త్రి తన పదవికి రాజీనామా చేశారు.

ఆయన నెరుగా ప్రధాని నెహ్రూకే దాన్ని సమర్పించారు. అయితే నెహ్రూ దాన్ని తిరస్కరించారు ఇక అదే ఏడాది నవంబర్ లో తమిళనాడులోని అరియాలూరు లో ఇంకో రైలు ప్రమాదం జరిగింది. ఎ దుర్ఘటనలో 144 మంది మరణించారు. ఇక లాభం లేదని శాస్త్రి తన పదవికి రాజీనామా చేసి నెహ్రూకే ఇచ్చేశారు. ఇంక తాను ఎవరి మాట వినేది లేదని తన బాధ్యతను ఆయాం భుజాల మీద మోశారు.

శాస్త్రి చేసిన రాజీనామా మీద నాటి పార్లమెంట్ లో చర్చ సాగింది. నెహ్రూ శాస్త్రి రాజీనామా ప్రకటన గురించి సభకు తెలియచేసినపుడు సభ్యులు చాలా మంది వద్దని వారించారు. కానీ ఇది తన బాధ్యత అని శాస్త్రి చెప్పుకున్నారు. అదీ ఆయన నిబద్ధత నిజాయతీ అని ఈ రోజుకీ చెబుతారు.

కానీ ఇపుడు చూస్తే అలాంటి నిజాయతీని ఎవరి నుంచి ఆశించలేమని అంటున్నారు. అందుకే రాజీనామా డిమాండ్లు వచ్చినా ఎవరూ పట్టించుకోరు. అంతా లైట్ తీసుకుంటారు. అది నాటి తరం. ఇది నేటి తరం. అందుకే అంత పెద్ద అంతరం. ఇప్పటి రాజకీయానికి కవరింగ్ ఎలా చేసుకోవాలో తెలుసు అన్న కామెంట్స్ కూడా వస్తున్నాయి.

గాజువాకలో ప్రపంచ సైకిల్ దినోత్సవం

గాజువాక, (విశాఖ సమాచారమ్): గాజువాక మెయిన్ రోడ్ సాయి శ్రీనివాస సైకిల్ స్టోర్స్ ఆధ్వర్యంలో ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా బలరెడ్డి సత్యనారాయణ కేక్ కోసి స్టాఫ్ కి కేకు స్వీట్స్ పంచి పెట్టడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ సైకిల్ అన్నది సామాన్యుని వాహనము సైకిల్ తో చిన్నదిన్న ప్రాంతాలను దాటుకపోవచ్చును అదేవిధంగా ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చును సైకిలు నిత్యజీవితంలో ఎక్కువగా వాడే దేశాలు కూడా ఉన్నాయి ప్రపంచంలో మొట్టమొదటి సైకిల్ జర్మనీ దేశస్థుడు కర్ల్ వాన్ డ్రైజ్ కనిపెట్టడం బిజరిగిందిబి న్యూయార్క్ లో జరిగిన ఐక్యరాజ్యసమితిలో 191 దేశాలు 72వ సాధారణ సదస్సులో సైకిల్ యొక్క ప్రాముఖ్యత గురించి చర్చించి జూన్ 3 తేదీన 2018 నుండి ప్రపంచ సైకిల్ దినోత్సవం చేయాలని నిర్ణయించారు. నేడు ప్రపంచంలోనే కూలి పని చేసేవారు పోస్టల్ డిపార్ట్మెంట్ వారు విద్యార్థులు పాఠశాలకు వెళ్ళుటకు సైకిలు వినియోగించడం జరుగుతున్నది ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు ఉత్తర ప్రదేశ్ మలయాళ సింగ్ యాదవ్ తమ పార్టీల సింబల్గా సైకిల్ గుర్తు పెట్టుకొని ఘన విజయం సాధించడం జరిగింది అదేవిధంగా తెలుగుదేశం ప్రభుత్వంలో నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలకు సైకిళ్లు పంపిణీ చేయడం జరిగింది.

. సైకిల్ షాప్ యజమాని మజ్జి ఉమాశంకర్ మాట్లాడుతూ 1980 సంవత్సరంలో మా నాన్నగారైన మజ్జి ప్రసాదరావు సైకిల్ షాప్ ని ప్రారంభించడం జరిగిందని సుమారు 43 సంవత్సరాలు నుండి సైకిలు వినియోదారులకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని ఇదే స్ఫూర్తితో వినియోగదారులు కూడా సహకరించాలని కోరారు.

మజ్జి శ్రీనివాసరావు జై మల్లేశ్వరరావు ఎస్ ఈశ్వరరావు ఎం సాయి ఎస్కే కాలింమ్ రమ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

కార్డోరియం ప్లస్

కావల్సిన వారు సంప్రదించండి:
9393949347

మన రక్త ప్రసరణను సమకుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశములు యందలి నాడులను శుద్ధంగా చేస్తుంది. పిబిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం పంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఎంపీ, బీఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి.స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.

జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179

విశాఖ సమాచారమ్

ఆదివారం 04-06-2023

అంతర్జాతీయ బ్రాహ్మణ దినోత్సవం

నువ్వెవరివి? అని అడుగితే తాను ఎవరో-ఏంటో, చెప్పుకోలేని స్థితిలో వున్నారు నేటి బ్రాహ్మణులు.

బ్రాహ్మణ శిక్షణ్యాన్ని, బ్రాహ్మణ మూల విశేషాలను, ఏ మాత్రం తెలియని అనేకమంది తమ నోటికొచ్చినట్లు బ్రాహ్మణులను చిన్న చూపు చూస్తు మాట్లాడే రోజులొచ్చాయి.

బ్రాహ్మణ విమర్శకులు, "ఓహో...బ్రాహ్మణులంటే ఇంత గొప్ప వారా? వీళ్లకు ఇంత తెలుసా? బ్రాహ్మణులకి ఇంత విస్తారమైన చరిత్ర వుందా? వీరిని బావనీడు, బామ్మడు, పంగనామాలోడు అని హేళన చేయవచ్చా?" అన్న ఆలోచన కలుగజేయాలి. హైందవ మతానికి, లేదా, వైదిక మతానికి ఒక ప్రత్యేక వుంది. వాల్మీకి రామాయణం రాసే కాలంలోనే బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర అనే నాలుగు వర్ణాలు వారుకలలో వున్నాయి. ఇతే, పుట్టుకతో అందరూ శూద్రులే పనప్పటికీ, తమ తమ విధి నిర్వహణ సంస్కారాలను బట్టి, బ్రహ్మ జ్ఞానం సంతరించుకున్న తదువరి, బ్రాహ్మణులుగా అవుతారని శంకరాచార్యులవారు వివరించారు.

ఆయన చెప్పిన దాని ప్రకారం ద్విజులని, విప్రులని, బ్రాహ్మణులని మూడు విడి-విడి పదాలున్నాయి. వీటి అర్థం ఒకటే ఐనా, కొంత వ్యత్యాసం వుంది. సమాజం అభివృద్ధి చెందిన నేడు కూడా, సామాజిక అవసరాల దృష్ట్యా, చాతుర్వర్ణాలుండవచ్చు కదా! అనాదిగా వస్తున్న సాంప్రదాయాలకు అనుగుణంగా, పౌరాణిక-ఇతిహాసిక కథనాల ప్రకారం, చాతుర్వర్ణ వ్యవస్థలో అత్యున్నతమైంది బ్రాహ్మణ్యం.

బ్రాహ్మణులు" అనే మాట "బ్రహ్మన్" - అంటే "యజ్ఞం" అనే పదం నుంచి వచ్చింది. యజ్ఞాలు చేసే వారు బ్రాహ్మణులని చెప్పుకోవచ్చు. అలానే "బ్రహ్మ" అంటే వేదం అని, జ్ఞానం అని, వీటి నుంచే బ్రాహ్మణ శబ్దం వచ్చిందని కూడా అంటారు. వేదాధ్యయనం చేసిన వాడు, ఆత్మ జ్ఞానం తెలిసిన వాడే బ్రాహ్మణుడని అర్థం.

తాను నిరంతరం చదువుకుంటూ వుండడం, శిష్యులకు బోధించడం, యజ్ఞాలు చేయడం, యజమానులతో చేయించడం, దానాలు ఇవ్వడం-తీసుకోవడం బ్రాహ్మణులు చేయాల్సిన పని. బ్రాహ్మణ వంశంలో పుట్టిన వారందరూ బ్రాహ్మణులు కాలేరు.

వారిలో ఉపనయనాది సంస్కారాలు, వైదిక కర్మలు లేని వారిని "మాత్రులు" అని వైదికాచారాలు పాటిస్తూ శాంత స్వభావులైన వారిని "బ్రాహ్మణులు" అని బ్రాహ్మణోచితమైన షట్ కర్మలను ఆచరించే వారిని "శ్రోత్రియులు" అని నాలుగు వేదాలను అధ్యయనం చేసిన వారిని, విద్యాంసులను "అనూచానులు" అని

ఇంద్రియాలను తమ వశంలో వుంచుకున్న వారిని "భ్రూణులు" అని ఎప్పుడూ ఆశ్రమంలోనో, అరణ్యంలోనో వుండే వారిని "ఋషికల్పులు" అని రేతస్కులను లేక సత్య ప్రజ్ఞులైన వారిని "ఋషులు" అనిటి సంపూర్ణ తత్వ జ్ఞానం కలవారిని "మునులు" అని అంటారు.

అఖండ భారత దేశంలోని అన్ని ప్రాంతాలలో బ్రాహ్మణులు విస్తరించి వున్నారు. ఉత్తర భారతంలో పంచ గౌడులుగా, దక్షిణ భారతంలో పంచ ద్రావిడులుగా నిలువబడే బ్రాహ్మణులు, భారతవనికి ఆవల వున్న దేశాలలోనూ వున్నారు. నేపాలలో "బహున్" లుగా నేపాల్ ఉన్న వారిని పాన్లు" లుగా, వివిధ పేర్లతో బ్రాహ్మణులున్నారు.

దక్షణాది బ్రాహ్మణులలో స్మార్తులు, వైష్ణవులు, మధ్వులని మూడు ప్రధానమైన విభాగాలున్నాయి.

వింధ్య పర్వతాలకు దక్షిణాన వున్న బ్రాహ్మణులలో తెలుగు వారికి ఒక ప్రత్యేక స్థానం వుంది. వీరిని తెలుగు బ్రాహ్మణులంటారు. వీరిలో స్మార్తులు అత్యధికులు. మధ్యుల సంఖ్య పరిమితం.

అంతవరకూ యుద్ధాలకు దక్షిణాన వున్న బ్రాహ్మణులలో తెలుగు వారికి ఒక ప్రత్యేక స్థానం వుంది. వీరిని తెలుగు బ్రాహ్మణులంటారు. వీరిలో స్మార్తులు అత్యధికులు. మధ్యుల సంఖ్య పరిమితం.

అంతవరకూ యుద్ధాలలో కూడా పాల్గొన్న బ్రాహ్మణులు పాలనా రంగంలోకి వచ్చారు. మరో కథనం ప్రకారం, మహాభారతాన్ని ఆంధ్రీకరించిన నన్నయ కాలానికి తరువాత, తిక్కన కాలానికి ముందు నియోగి బ్రాహ్మణుల తెగ ఏర్పడి వుండవచ్చు. వేంగి చాళుక్యుల కాలంలో బ్రాహ్మణుల చరిత్ర గొప్ప మలుపు తిరిగింది. అంత వరకు, వేద పఠనానికి, పురోహితానికి మాత్రమే పరిమితమైన బ్రాహ్మణులు, మంత్రాంగ, మంత్రిత్వ నిర్వహణలకు పూనుకున్నారు. బహుశా అప్పటి నుంచి వైదిక, నియోగి శాఖలు ఏర్పడి వుండవచ్చు.

మొత్తం మీద బ్రాహ్మణులలో నియోగి శాఖ ఎలా ఏర్పడిందనే అంశంపై చాలా కథలు ప్రచారంలో వున్నాయి. వేటిలో ఏది నిజమో, ఏవి కావో మరింత పరిశోధనలు చేయాల్సి వుంటుంది. వైదికులైనా, నియోగులైనా, తమ పని తాము చేసుకుని పొట్టన్న బ్రాహ్మణులను, తమ బ్రతుకేదో తాము బ్రతుకుతున్న బ్రాహ్మణులను చీటికి-మాటికి వేలెత్తి చూపుతూ, వారేదో తప్పు చేశారని చరిత్ర వక్రీకరించి మాట్లాడడం ఎంతవరకు సబబు?

చివరకు జరిగినదేంటి? అర్థికంగా బ్రాహ్మణులు బాగా చితికి పోయారు. వ్యవసాయం మీద, భూమి మీద ఆధారపడిన బ్రాహ్మణులు, చట్టాల పుణ్యమా అని ఆ రకమైన ఉపాధిని కోల్పోయారు. వున్న భూమి వ్యవసాయ భూపరిమితి చట్టం కింద ప్రభుత్వానికి పోయింది. రోజు గడవడం కష్టమైంది.

ఒక నాటి పౌరోహిత్యం, పూజారి జీవితం, ఆయుర్వేద వైద్యం బ్రాహ్మణుల బ్రతుకు తెరువుగా కొనసాగడం కష్టమై పోయింది. వీటికి ఒకవాడు లభించిన గౌరవ మర్యాదలు కూడా కరవై పోయాయి. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని బ్రాహ్మణుల స్థితిగతులపై అధ్యయనం చేసిన ఒక సంస్థ, పలు ఆసక్తికరమైన నిజాలను వెలుగులోకి తెచ్చింది.

5-18 సంవత్సరాల వయసున్న బ్రాహ్మణ బాల-బాలికలలో సుమారు 44 శాతం మంది ప్రాథమిక స్థాయిలో, మరో 36 శాతం మంది హయ్యర్ సెకండరీ స్థాయిలో పాఠశాల విద్యకు స్వస్తి చెపుతున్నారు. బ్రాహ్మణే తరుల ఆదాయంతో పోల్చి చూస్తే, నూటికి తొంబై శాతం మంది ఆదాయం చాలా తక్కువ.

అనాథ బ్రాహ్మణుల శాతం అఖిల భారత సాధారణ కేటగిరీ సగటు కంటే చాలా ఎక్కువ. ఇంటర్మీడియట్ స్థాయి దాటి చదువు కొనసాగించేవారు దాదాపు లేనట్లే! కడు బీదరికంతో అల్లల్లాడి పోతున్న పలువురు బ్రాహ్మణులు, పల్లెల నుంచి పట్టణాలకు ఉపాధి కొరకు వలసపోయే పరిస్థితులుతాల్చాయి.

చేతికందిన పని చెయ్యక్కుంటున్నారు. మొదట్లో చాలా మంది ప్రభుత్వ ఉద్యోగాలలోప స్థిరపడిపోవచ్చని భావించారు. న్యాయవాద వృత్తిలోనో, వైద్య వృత్తిలోనో రేరుదామని కలలు కన్నారు. అదీ ఆందని ద్రాక్ష పండే ఐంది. రిజర్వేషన్ల మూలాన వారికి ప్రభుత్వ ఉద్యోగాలు దొరక కుండా పోయాయి.

ప్రయివేట్ గా ఏదన్నా చేసుకుందామంటే ఆర్థిక స్థోమత అడ్డొచ్చింది. చివరకు గృహ సంబంధమైన చాకిరీ చేసే వివిధ వృత్తులలో స్థిరపడి పోవాల్సి వచ్చింది. బ్రాహ్మణులలో నిరుద్యోగ శాతం దాదాపు 75 మేరకు చేరుకుంది. ఆ మధ్యన అమెరికా దేశానికి చెందిన వాల్ స్ట్రీట్ జర్నల్, బ్రాహ్మణులకు సంబంధించి ఒక ఆసక్తికరమైన కథనాన్ని ప్రచురించింది.

ఒకనాడు ప్రత్యేక హక్కులు కల వర్గంగా భావించబడిన బ్రాహ్మణులు, రాజాజుల కనుసన్నలలో జీవనం సాగించిన బ్రాహ్మణులు, గత కొన్ని దశాబ్దాలుగా, భారత ప్రభుత్వ రిజర్వేషన్ చట్టాల మూలంగా, కనీ వినీ ఎరుగని కష్టాలు ఎదుర్కోవాల్సి వచ్చిందని ఆ జర్నల్ పేర్కొంది. జాతీయ ఆర్థిక జీవన స్రవంతిలో బ్రాహ్మణుల భాగస్వామ్యం లేకుండా పోతోందని కూడా రాసింది.

వాస్తవాలు కఠినంగా ఉన్నా బ్రాహ్మణ వృత్తికన్నా యాచక వృత్తి మిన్నగా ఉంది దేహి అని చేయి చాచలేము. అర్థాకలితో బతకలేరు..

కడుపున పుట్టిన పిల్లలకి సైతం సరైన పోషణ అందించలేకపోతున్న బ్రాహ్మణు కోకొల్లలు..

ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ అభినందన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పోలీస్ సిబ్బంది మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండేందుకు, క్రమశిక్షణ, సంయమనంతో విపత్తులను ఎదుర్కొనేందుకు శిక్షణ ఎంతో ఉపయోగపడుతుంది: జిల్లా ఎస్పీ కె.వి మురళీకృష్ణ అన్నారు.ఆర్మ్డ్ రిజర్వ్ హెడ్ క్వార్టర్స్ కైలాసగిరి లో శుక్రవారం స్థాథ పెరేడ్ సందర్భంగా జిల్లా ఎస్పీ కె.వి. మురళీకృష్ణ ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు సారథ్యంలో పెరేడ్ కమాండర్ వెంకట్రావు అధ్వర్యంలో సిబ్బందితో ఎస్పీ కి గౌరవ వందనం చేశారు.ఈ సందర్భంగా , పెరేడ్ ను సమీక్షించి సిబ్బందిని ఎస్పీ అభినందించారు. క్రమశిక్షణతో ఉంటూ, పునఃశ్చరణ తరగతులు నిర్వహించడం ద్వారా, ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది వృత్తి జీవితంలో మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటూ మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. వివిఐపి బందోబస్తులు, ఎస్కార్ట్ లు, ధర్నాలు, ర్యాలీలు మరియు రాస్తారోకోలు తదితర భద్రతా విధులు నిర్వహించేటప్పుడు సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండి సంయమనంతో వ్యవహరించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఉంటుందని, ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.వి జయబాస్కర్, ఏ.ఆర్ డిఎస్పీ పి.నాగేశ్వరరావు, ఎస్సై ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణారావు, వెంకట్రావు, సతీష్ మరియు అరవింద్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లిలో ప్రారంభమైన నాటకోత్సవాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని జార్జి క్లబ్ లో వైకే నాగేశ్వరరావు నాటక పరిషత్, ఆది లీల ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉభయ తెలుగు రాష్ట్రాల నాటకోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కొణతాల వెంకటనారాయణమ్మ కళా ప్రాంగణంలో జార్జి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బుద్ధ కాళి విశ్వేశ్వరరావు ,మల్ల చంద్రశేఖర రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. నాటకోత్సవాలలో భాగంగా ముందుగా శర్వాణి గిరిజన సాంస్కృతిక సేవాసమితి బోరివంక శ్రీకాకుళం వారిచే నిర్జీవ నినాదం నాటిక ప్రదర్శించబడింది. అడపా సూరిబాబు రచించిన నాటికను బిఎంఎస్ పట్నాయక్ దర్శకత్వం వహించారు. తీర్థప్రదం నేపథ్యంలో సాగిన ఈ నాటిక ప్రేక్షకులను ఆలోచింపజేసింది. అనంతరం తెలుగు కళా సమితి విశాఖపట్నం వారిచే నిశ్శబ్దమా నీ ఖరీదు ఎంత? నాటిక ప్రదర్శన జరిగింది. రచన పిటి మాధవ్, దర్శకత్వం చలసాని కృష్ణ ప్రసాద్ వహించారు. కుటుంబ నేపథ్యంలో సాగిన ఈ నాటిక ఆద్యంతం ప్రేక్షకులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి ఆళ్ల వెంకట నూకేశ్వర రావు, నాటకోత్సవాల కన్వీనర్ కేయం నాయుడు, వై సేవాగేశ్వరరావు నాటక కళాపరిషత్ వారు బొప్పన నరసింహ రావు (బుజ్జి), నడింపల్లి వెంకటేశ్వరరావు, క్లబ్బు ఉపాధ్యక్షుడు చవితిన నర్సింగరావు, సహాయ కార్యదర్శులళ్ల సూర్య రామకృష్ణ, డివిఎస్కే నాయుడు, పాలకవర్గ సభ్యులు బొడ్డే డ భాస్కరరావు, వాకాడ కోటేశ్వరరావు, సూరే సతీష్ కుమార్ మల్ల సీతా మహేశ్వరరావు, పీలా అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు

మా పొట్టపై కొట్టకండి మహా ప్రభో! తహసీల్దార్‌కు రైతుల వినతి

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): గత మూడు నాలుగు రోజులు బట్టి ప్రభుత్వ భూమి అవలోని మట్టిని తరలించిపోతున్న మట్టి మాఫియా ఆగడాల అరికట్టాలని ఒడిమెట్ల గ్రామం రోడ్డుపై వినాయకుడి గుడి దగ్గర నిరసన తెలియజేయడం జరిగింది ఈ నిరసన కార్యక్రమానికి రైతుల పెద్ద ఎత్తున హాజరవడం జరిగింది రైతులు కలుపుకొని నిరసన తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి పాయకరావుపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు అనకాపల్లి జిల్లా పిసిసి సెక్రెటరీ బి ఏసు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం అప్పలరాజు మరియు10. వార్డ్ మెంబర్ బి రెడ్డి శివ,నర్సింగ్ రావు వీర వెంకట గణేష్ రైతులు అందరూ కలిపి టిప్పర్ లారీలు ఆఫ్ చేయడం జరిగింది వెంటనే యాజమాన్యం వచ్చేవరకు నిరసన తెలియజేయడం జరిగింది మట్టి మాఫియా యాజమాని వచ్చి సాయంకాలం లోగా మట్టిని తీయకుండా ఆపు చేస్తామని దగ్గుపల్లి సాయి హామీ ఇవ్వడం జరిగినది అయినా రైతు లు నిరసన వ్యక్తం చేసారు. వైసీపీ నాయకులు అధికారం ఉండని ఇసుక మట్టి ని కూడా అమ్మేస్తూ తరువాత ప్రజల ను ఇబ్బంది పెడతారని వారు అన్నారు.దీనిపై తహసీల్దార్ వెంటనే తగు చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలనీ రైతు లు ఆవేదన వ్యక్తం చేసారు.

విపత్తు వేళ కదిలొచ్చిన యువత

ఒడిశాలోని బాలేశ్వర్ జిల్లాలో మూడు రైళ్లు ఢీ కొన్న ఘటన వందలాది కుటుంబాల్లో పెను విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. ఈ ఆపద సమయంలో కొందరు స్థానికులు మానవత్వాన్ని చాటుకున్నారు. గాయ పడిన వారికి రక్తం అందించేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు.

బాలేశ్వర్ సమీపంలోని బహనగా బజార్ వద్ద జరిగిన ఈ విషాద ఘటనలో 238 మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 900 మందికి పైనే గాయపడ్డారు. గాయపడిన వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రితో పాటు పలు సమీప ఆసుపత్రులకు తరలించారు. అయితే ఈ పరిస్థితుల్లో గాయపడిన వారికి రక్తం అవసరం ఉంటుందని ఆలోచించిన వందలాదిమంది యువకులు ముందుకు వచ్చారు.

మానవత్వాన్ని చాటారు. వారంత నిన్న రాత్రే ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని రక్త దానం చేశారు. వీరంతా ఏ పిలుపు లేకుండానే స్వచ్ఛందంగా ముందుకొచ్చి మానవత్వాన్ని చాటుకున్నారని స్థానికులు అంటున్నారు. గాయపడిన వారికోసం రిస్క్ తీసుకుని మరి వచ్చి రక్తదానం చేశారు. స్థానికులు సైతం ఘటన స్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు.

బోగీల్లో చిక్కుకున్న వారిని బయటకు తీశారు. ప్రమాదం గురించి తెలియగానే వెంటనే అక్కడకు బయల్దేరామని ఓ స్థానికుడు చెప్పుకొచ్చాడు. దాదాపు 200-300 మందిని కాపాడగలిగామన్నారు. ప్రమాద స్థలంలో భారత సైన్యం ముమ్మర సహాయక చర్యలు చేపట్టింది. బోగీల కింద చిక్కుకున్న వారిని బయటకు తీసి శరవేగంగా ఆసుపత్రులకు తరలించింది. 200 అంబులెన్స్ లను ఘటనాస్థలంలో ఏర్పాటు చేయగా.. ఇందులో 167 చరకు 108 వాహనాలు కాగా.. 20కి పైగా ప్రభుత్వ అంబులెన్సు ఉన్నాయి. వీటితో పాటు 45 మొబైల్ హెల్త్ బృందాలు ఘటనాస్థలంలో అందుబాటులో ఉన్నాయి.

అదనంగా మరో 50 మంది వైద్యులను కూడా పంపించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తానికి ఈ ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయంశమైంది. దాదాపు 238 మంది ప్రాణాలు కోల్పోవడంతో ఒక్కసారిగా భయాందోళనకు గురవుతున్నారు. గాయపడిన వారికోసం ముందుకు వచ్చిన యువత.. తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ ఘటన బాధితుల కుటుంబాల్లో విషాదాన్ని నింపింది.

అనకాపల్లిలో ఉత్సాహంగా వెయిట్ లిఫ్టింగ్ శిక్షణ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ ఈనెల 23 నుండి నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణా తరగతులలో భాగంగా స్థానిక జార్జ్ క్లబ్లో నిర్వహిస్తున్న వెయిట్ లిఫ్టింగ్ వేసవి శిక్షణ తరగతులలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. జార్జ్ క్లబ్ కోచ్ ఎంఎన్ఎస్ అప్పారావు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు విద్యార్థులకు వెయిట్ లిఫ్టింగ్ లో మెలుకువలు తెలుపుతూ శిక్షణ ఇస్తున్నారు. యువతి, యువకులు వ్యాయామక్రీడ అయిన వెయిట్ లిఫ్టింగ్ లో రాణించేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. వెయిట్ లిఫ్టింగ్ లో అనకాపల్లి వాస్తవ్యుడు మాణిక్యారావు ఒలింపిక్స్ లో పాల్గొని అనకాపల్లికి ఒక ప్రత్యేకతను తీసుకొచ్చారు. అలాగే ఉత్తరాంధ్ర కు చెందిన కరణం మల్లేశ్వరి,నీలం శెట్టి లక్ష్మి వెయిట్ లిఫ్టింగ్ లో అంతర్జాతీయ స్థాయిలో స్వర్ణ పథకాలు సాధించి రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చారు. వారిని ఆదర్శంగా తీసుకొని ఈ శిక్షణ తరగతులలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ప్రతినిత్యం జీవీఎంసీ శిక్షణ పొందుతున్న విద్యార్థులకు పోషకాహారాన్ని పంపిణీ చేసి ప్రోత్సహిస్తోంది. జార్జి కబ్ పాలకవర్గం వేసవిశిక్షణ తరగతులు నిర్వహించేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తోంది.

ఏజెంట్ల ఇంటికి ఎల్ఐసీ మేనేజర్

పిఠాపురంలో ఏజెంట్లను ఉత్సాహపరుస్తున్న చౌహాన్

పిఠాపురం, (విశాఖ సమాచారమ్): లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) పిఠాపురం శాఖ ఆల్ ఇండియా లో ప్రథమ స్థానంలో ఉంచే విధంగా చర్యలు చేపడుతున్నట్లు బ్రాంచ్ మేనేజర్ ఎస్.రాము చౌహాన్ తెలిపారు. శనివారం ఎల్ఐసి ఏజెంట్లు, డెవలప్మెంట్ ఆఫీసర్లను ఉత్సాహపరిచేందుకు వారి వారి నివాసాల వద్దకు వెళ్లి సాలువ, బొకేలతో సత్కరించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ రాము చౌహాన్ మాట్లాడుతూ ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్లు, క్లియా లీడర్లు, ఏజెంట్లు ప్రతి కుటుంబంలో ప్రతి వ్యక్తికి ఎల్ఐసి పాలసీ అందించి వారి కుటుంబానికి భరోసాగా ఎల్ఐసి ఉందని తెలియపరచాలని సూచించారు. ప్రతి ఏజెంటు, డెవలప్మెంట్ ఆఫీసర్లు, క్లియా లీడర్లు ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు. పిఠాపురం ఎల్ఐసి బ్రాంచ్ లో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరు ఎల్ఐసి కుటుంబ సభ్యులే అన్నారు. పిఠాపురం బ్రాంచ్ ఉన్నత స్థితికి ఎదిగే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. శనివారం బ్రాంచ్ మేనేజర్ రాము చౌహాన్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ అనిల్ కుమార్ లు డెవలప్మెంట్ ఆఫీసర్లు శ్రీనివాసరావు ,ప్రవళిక ,క్రియా టీం లీడర్ బిఎస్ ప్రకాశరావు, కాబోయే డెవలప్మెంట్ ఆఫీసర్లు పి రాజబాబు, మనోజ్ లను ఘనంగా సత్కరించారు.

గ్రూప్-1 పరీక్షలను పరిశీలించిన కలెక్టర్

కాకినాడ, (విశాఖ సమాచారమ్): ఏపీపీఎస్సీ (గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు శనివారం నుంచి ప్రారంభమైన నేపథ్యంలో శనివారం కాకినాడ జేఎన్టీయూ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ బ్లాక్ లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టరు డా. కృతికాశుక్ల.. అదనపు ఎస్పీ పీ.శ్రీనివాసు, రెవిన్యూ అధికారులతో కలిసి తనిఖీ చేశారు. పరీక్షల నిర్వాహణ, అభ్యర్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను కలెక్టరు కృతికా శుక్ల ఈ సందర్భంగా పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జూన్ 03 నుంచి 10వ తేదీ వరకు (గ్రూప్-1 ప్రధాన పరీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించ బడుతున్నాయన్నారు. కాకినాడ జిల్లా జేఎన్టీయూలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో రెండు బ్లాకుల్లో 460 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారని ఆమె తెలిపారు. తొలి రోజు తెలుగు పరీక్షకు సంబంధించి 460 మందికి గాను 365 మంది అభ్యర్థులు హాజరైనట్లు కలెక్టరు కృతికా శుక్ల తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టరు వెంట లైజనింగ్ ఆఫీసర్, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ కె.సుబ్బారావు, జేఎన్టీయూ చీఫ్ సూపరింటెండెంట్, ప్రిన్సిపల్ డా.యూ.పి.రత్నకుమారి, ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ బీఎస్ఆర్.మూర్తి, ఎ.ఎస్వో బిపీఏఎస్.శేఖర్, అర్బన్ తహసీల్దార్ సీతాపతి రావు ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

ఈ పండ్లు తింటే వయస్సు గుర్తించలేనంత యవ్వనంగా ఉంటారు

మనలో చాలామంది సంవత్సరం గడుస్తున్న కొద్దీ వయసు మీద పడుతుందని తెగ బాధ పడుతూ ఉంటారు. వయసు కనపడనీయకుండా ఉండటంకోసం యాంటీ ఏజింగ్ క్రీములు, సీరమ్ లు వాడుతూ ఉంటారు. అయితే అవేవీ అవసరం లేకుండానే యాంటీ ఏజింగ్ ఫ్రూట్స్ ఆహారంలో భాగంగా చేసుకుంటే యవ్వనంగా, నిత్యనూతనంగా కనబడతారని, వయసు అసలు గుర్తుపట్టలేనంతగా యంగ్ గా మారతారని చెబుతున్నారు.

వయసు కనబడనివ్వకుండా, అందాన్ని ఇనుమడింపజేసే ఆ పండ్లు ఏమిటో తెలుసుకుందాం. ఆరోగ్యాన్ని మరియు ఆరోగ్యకరమైన చర్మాన్ని కాపాడుకోవడానికి ఆహారంతోపాటు జీవనశైలి ముఖ్యమైన పాత్రను పోషిస్తుంది. జీవనశైలిలో మార్పులతో పాటు ఆహారంలో కొన్ని యాంటీ ఏజింగ్ ఫ్రూట్స్ ను చేర్చుకుంటే యవ్వనంగా కనిపిస్తారు.

ఇక అటువంటి పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉన్న నారింజ పండు ఒకటి. దీనిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన చర్మ సంరక్షణ చేసి, చర్మం ముడతలు రాకుండా కాపాడతాయి. ఏజింగ్ సమస్యలు లేకుండా చేస్తాయి. వృద్ధాప్యాన్ని మరియు అనేక వ్యాధులను నిరోధించే ఫ్రీ రాడికల్స్ తో ఇవి పోరాడతాయి.

ఇక మన శరీరంలో కొలాజన్ ఉత్పత్తిని పెంచి, శరీరాన్ని ముడతలు లేకుండా చేసి, యవ్వనంగా వుంచటంలో పుచ్చకాయలు దోహదం చేస్తాయి. పుచ్చకాయలు శరీరాన్ని హైడ్రేట్ గా కూడా ఉంచుతాయి . ద్రాక్ష పళ్లలో యాంటీ ఏజింగ్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మ కణాలు దెబ్బతినకుండా కాపాడతాయి. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి దోహదం చేస్తాయి.

బొప్పాయి ఆరోగ్యానికే కాదు చర్మానికి ఎంతో మేలు చేస్తుంది . చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచుతుంది . చర్మ కణాలు డ్యామేజ్ కాకుండా బొప్పాయి కాపాడుతుంది. బొప్పాయి కూడా ఏజింగ్ లక్షణాలను బయటకు రాకుండా చేస్తుంది. కివీ పండ్లు చర్మాన్ని మృదువుగా మెరుస్తూ ఉండేలా చేస్తాయి.

కివీ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు విటమిన్ సి మరియు విటమిన్ ఈ చర్మ సౌందర్యాన్ని పెంచడానికి పనిచేస్తాయి. అవకాడోలో విటమిన్ల ఆరోగ్యకరమైన కొవ్వులతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వీటిని తినడం వల్ల ఆరోగ్యంగా ఉండడమే కాకుండా, చర్మం కూడా ఆరోగ్యంగా మారుతుంది. యాంటీఏజింగ్ బెనిఫిట్స్ ఇందులో ఉంటాయి.

మీరు మీ ఒడిలో ల్యాప్‌టాప్ పెట్టుకుని పని చేస్తున్నారా..? అది మీ ప్రాణాలకు ముప్పు కావచ్చు



ఈ పద్ధతి సౌకర్యవంతంగా అనిపించినా.. ఆరోగ్యానికి హానికరం అంటున్నారు నిపుణులు. ఇలా ఇష్టం వచ్చిన విధంగా కూర్చొని గంటల తరబడి లాప్ టాప్ వాడటం వలన అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని హెచ్చరిస్తున్నారు. అందువల్ల ల్యాప్ ట్యాప్ వాడేవారు కొన్ని జాగ్రత్తలను పాటించటం ముఖ్యం.

ఈ రోజుల్లో చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ లాప్ ట్యాప్ వాడుతున్నారు. కరోనా అనంతరం వర్క్ ఫ్రం హోమ్, %అత్రిఅవపి% క్లాస్ లు బాగా పెరిగిపోయాయి. దీంతో చిన్న పెద్దా అనే తేడా లేకుండా గంటల తరబడి లాప్ ట్యాప్ వాడవలసి వస్తుంది. ఇష్టం వచ్చిన విధంగా కూర్చొని లాప్ ట్యాప్ వాడే సౌలభ్యం ఉండటం వల్ల ప్రతిఒక్కరూ డెస్క్ టాప్ కంటే, లాప్ ట్యాప్ అంటే ఇష్టపడుతున్నారు. కోవిడ్ వచ్చిన తర్వాత, చాలా మంది ఇంటి నుండి పని చేయడం ప్రారంభించారు. చాలా కంపెనీలు తమ సిబ్బందిని ఇంటి నుండి పని చేయడానికి అనుమతిస్తూనే ఉన్నాయి. అలాగే, చాలా మంది ఉద్యోగులు ఇంటి నుండి పని చేయడానికి ఇష్టపడతారు. ఈ పద్ధతి సౌకర్యవంతంగా అనిపించినా.. ఆరోగ్యానికి హానికరం అంటున్నారు నిపుణులు. ఇలా ఇష్టం వచ్చిన విధంగా కూర్చొని గంటల తరబడి లాప్ టాప్ వాడటం వలన అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని హెచ్చరిస్తున్నారు.

ఆఫీసులో పని వాతావరణం ఇంట్లో పని శైలికి చాలా భిన్నంగా ఉంటుంది. కంపెనీ నిబంధనల ప్రకారం ఆఫీసుకు వెళ్లేవారు డ్రెస్సింగ్ స్టైల్‌ను తప్పనిసరిగా అనుసరించాల్సి ఉంటుంది. ఇంటి నుండి పని చేసే వ్యక్తులు వారికి నచ్చిన విధంగా ఉండవచ్చు. కొంతమంది కూర్చొని పని చేస్తే మరికొందరు మంచం మీద పడుకుని పని చేస్తారు. ఇలా చేయడం వల్ల వారికి కొన్ని వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది.

ఇంటి నుండి పని చేయడం వల్ల కలిగే నష్టాలు..

బరువు పెరుగుట: ఇంటి నుండి పని చేయడం వల్ల మీ శారీరక శ్రమ తగ్గుతుంది. మీరు బరువు పెరిగేలా చేస్తుంది. గంటల తరబడి మంచం మీద కూర్చొని పని చేస్తే నడుము చుట్టూ కొవ్వు పెరుగుతుంది.

సోమరితనం: మంచం మీద పనిచేయడం లేదా పడుకుని పని చేయడం మిమ్మల్ని సోమరిగా చేస్తుంది. ఇది మీ ఆరోగ్యానికి మంచిది కాదు.

వెన్నునొప్పి: మీరు మంచం మీద కూర్చుని ల్యాప్‌టాప్‌లో పని చేస్తే, మీ తుంటి, వెన్ను నొప్పి రావచ్చు. కాబట్టి పీలైనంత వరకు కుర్చీలో కూర్చుని పని చేయండి.

రోజంతా ల్యాప్‌టాప్‌ను ఒడిలో పెట్టుకొని పనిచేసేవారికి తొడ భాగంలో చర్మ సమస్యలు రావచ్చు. కొందరిలో ఇది చర్మ క్యాన్సర్‌కి దారి తీసే ప్రమాదం ఉంది. కనుక ఒడిలో పెట్టుకోవద్దు.

జుట్టుకు ఆనియన్ సీరమ్ ఇలా అప్లై చేస్తే.. దృఢమైన, షైనీ జుట్టు మీ సొంతమవుతుంది



ఆహార అలవాట్లు, జీవన శైలి, వాతావరణ మార్పుల వల్ల జుట్టుపై విపరీతమైన ప్రభావం పడుతుంది. తగిన పోషణ లేక జుట్టు చిట్లిపోవడం, రాలడం, పొడిబారడం, పెలుసుగా మారడం లాంటి సమస్యలు వస్తాయి. జుట్టు అందంగా, లావుడా, దృఢంగా ఉండాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. కానీ అలా ఉండాలంటే కొన్ని చిట్కాలు తప్పకుండా పాటించాల్సిన విషయాన్ని మర్చిపోతుంటారు.

జుట్టు పెరుగుదలకు ఉల్లిపాయ సీరం ఎలా పని చేస్తుందంటే.. ఉల్లిపాయ రసంలో ఉండే పోషకాలు జుట్టు పెరుగుదలను మెరుగుపరుస్తాయి. ఇందులో సల్ఫర్, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, మినర్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి జుట్టు పెరుగుదలకు, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడతాయి. అనియన్ సీరమ్ హెయిర్ ఫోలికల్స్ కు పోషణ అందిస్తుంది. జుట్టును బలోపేతం చేయడం, తలపై రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

1. జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది: జుట్టు ఆరోగ్యంగా ఉండటానికి ముందు జుట్టు రాలకుండా ఉండాలి. మొదట చేయాల్సిన పని జుట్టు రాలడాన్ని తగ్గించడం. యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలతో నిండిన ఉల్లిపాయ సీరమ్ ఇన్ఫెక్షన్లను దూరం చేస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. చుండ్రు లేదా స్కాల్ప్ ఇన్ఫెక్షన్ల వంటి సమస్యలను పరిష్కరించడానికి కూడా సహాయపడుతుంది. ఇది జుట్టు మూలాలను బలపరుస్తుంది. జుట్టు రాలడాన్ని, చిట్లిపోవడాన్ని తగ్గిస్తుంది.

2. జుట్టును మెరుపును అందిస్తుంది: ఉల్లిపాయ సీరమ్ ను క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల జుట్టు మెరుపును సంతరించుకుంటుంది. జుట్టు నునుపుగా, అందంగా తయారవుతుంది. అనియన్ సీరమ్ జుట్టు షాఫ్ట్ యొక్క ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది జుట్టును సున్నితంగా మారుస్తుంది.

3. స్కాల్ప్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: బిల్డింగ్ నిలబడటానికి పునాది ఎంత ముఖ్యమో.. జుట్టు ఆరోగ్యాన్ని స్కాల్ప్ అంత ముఖ్యం. అనియన్ సీరమ్ ను అప్లై చేసుకోవడం వల్ల స్కాల్ప్ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇందులో యాంటీమైక్రోబియల్ లక్షణాలు ఉంటాయి. ఇది స్కాల్ప్ ను శుభ్రంగా, బ్యాక్టీరియా, ఫంగస్ లేకుండా ఉంచడంలో సహాయపడుతుంది. చుండ్రు, దురద వంటి సమస్యలను నివారిస్తుంది.

4. జుట్టు పెరుగుదలలో సహాయపడుతుంది: ఉల్లిపాయ సీరమ్‌లో సల్ఫర్ పుష్కలంగా ఉంటుంది. కొల్లాజెన్ ఉత్పత్తికి అవసరం - జుట్టు పెరుగు దలను ప్రేరేపించడానికి అవసరమైన ప్రోటీన్ ఇది. ఇది హెయిర్ ఫోలికల్స్ ను పోషిస్తుంది. స్కాల్ప్‌కు రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది.

అనియల్ సీరమ్ ఎలా తయారు చేసుకోవాలి: 1. ఉల్లిపాయ పొట్టు తీసేసి కట్ చేసుకోవాలి. 2. బ్లెండర్‌లో వేసి పేస్ట్ లా తయారు చేసుకోవాలి. 3. కాటన్ క్లాత్ తీసుకుని అందులో ఉల్లిపాయ పేస్ట్ వేసి రసాన్ని వేరు చేసుకోవాలి. 4. ఆ రసంలో కొబ్బరి నూనె, ఆముదం, ఇతర నూనెలను కొన్ని చుక్కలు వేసుకోవాలి. 5. బాగా కలిపి వేరే డబ్బాలోకి తీసుకోవాలి. 6. మసాజ్ చేసుకుంటూ ఈ సీరమ్ ను జుట్టుకు అప్లై చేసుకోవాలి. 7. ఓ అరగంట తర్వాత నీటితో కడిగేసుకోవాలి. 8. ఉల్లిపాయ వాసన పోవడానికి తేలికపాటి షాంపూ వాడాలి.

ఉదయం ఖాళీ కడుపుతో ఎండబెట్టిన నిమ్మతొక్కపొడిని తీసుకున్నట్లయితే ఈ వ్యాధులకు చెక్ పెట్టొచ్చు

నిమ్మకాయ నుండి రసాన్ని పిండి, తొక్కను పక్కన పడేస్తాం. అలా చేస్తే మనం ఎన్నో పోషకవిలువలను పోగొట్టుకున్నట్లే. ఎందుకంటే నిమ్మతొక్కలోనూ బోలెడన్ని ఆరోగ్య ప్రయోజనాలున్నాయి.

మనం సాధారణంగా చేసేది మార్కెట్ నుండి నిమ్మకాయ తెచ్చాక ఫ్రిజ్ లో పెట్టడం, లేదంటే ఈ ఎండాకాలం దాహం తట్టుకోలేక రెండు ముక్కలుగా కోసి, గ్లాసులో రసం పిండుకుని తాగుతాం. అయితే కొన్ని వంటకాల్లో నిమ్మకాయ తప్పనిసరిగా అవసరం ఉంటుంది. నిమ్మరసం పిండుకుని తొక్కను పడేస్తుంటాం. అయితే మీకు తెలుసా, ఈ నిమ్మ పండు తొక్క నుండి కూడా, ఆరోగ్యానికి ఆశించే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.

నిమ్మ తొక్క ఆరోగ్య ప్రయోజనాలు:

ఈ నిమ్మకాయ తొక్కలో నిమ్మరసం కంటే ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. అదనంగా, ఫ్లేవనాయిడ్ D-లిమోనెన్ కూడా ఈ పండు తొక్కలో సమృద్ధిగా ఉంటుంది, ఈ రెండు ముఖ్యమైన భాగాలు శరీరం రోగనిరోధక శక్తిని పెంచే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి . దీని నుండి చాలా ఆరోగ్య ప్రయోజనాలను ఆశించవచ్చు.

గుండె ఆరోగ్యం కోసం:

ధూమపానం చేసేవారు, అధిక రక్తపోటుతో బాధపడేవారు, రక్తంలో చెడు కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండటం, మధుమేహం, బరువు పెరగడం లేదా అధిక మానసిక ఒత్తిడికి లోనవడం, కొన్ని చెడు అలవాట్లను అలవర్చుకోవడం వల్ల గుండె సమస్యలు వస్తాయి. కానీ నిమ్మకాయ తొక్కలో ఉండే సహజమైన ఫ్లేవనాయిడ్ విటమిన్ సి, పెక్టిన్ రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ కంటెంట్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ కంటెంట్‌ను పెంచడంలో సహాయపడతాయి. ఇది రక్తపోటును తగ్గిస్తుంది .గుండె సంబంధిత సమస్యలను నివారిస్తుంది.

క్యాన్సర్ వంటి వ్యాధులతో పోరాడేందుకు:

నిమ్మ తొక్కలో ఉండే ఫ్లేవనాయిడ్స్, విటమిన్ సి అనే రెండు శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని తెల్ల రక్త కణాల సంఖ్యను పెంచి, క్యాన్సర్ కారక కణాలను నాశనం చేస్తాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ప్రధానంగా నిమ్మ తొక్కలో ఉండే యాంటీఆక్సిడెంట్ మూలకాలు శరీరం నుండి విష వ్యర్థాలను తొలగిస్తాయి, వాపుకు కారణమయ్యే ఫ్రీ రాడికల్ ఎలిమెంట్స్‌తో పోరాడుతాయి. మహిళలకు కడుపు సంబంధిత రొమ్ము క్యాన్సర్ సమస్యలతో పోరాడుతాయి. కాబట్టి, దాని ప్రయోజనాలను పొందాలంటే, మీరు మీ రోజువారీ ఆహారంలో నిమ్మకాయను ఉపయోగించడం అలవాటు చేసుకోవాలి. కానీ నిమ్మతొక్క క్యాన్సర్‌కు శాశ్వత నివారణ కాదని తెలుసుకోండి.

మధుమేహం నియంత్రణకు:

ప్రధానంగా, నిమ్మ తొక్కలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, పెక్టిన్ అని పిలువబడే ఫైబర్ కంటెంట్ బలమైన యాంటీఆక్సిడెంట్ లక్షణాలను పెంచుతుంది. ఇది తక్కువ తీపి సూచికను కలిగి ఉంటుంది. ఇవి శరీర బరువును తగ్గించడమే కాకుండా రక్తంలో అధిక చక్కెర స్థాయిలను నియంత్రించి మధుమేహ వ్యాధిని అదుపులో ఉంచుతాయి. నిమ్మ తొక్క మాత్రమే కాదు, నిమ్మరసం కూడా మధుమేహాన్ని అదుపులో ఉంచుతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. చక్కెర లేకుండా నిమ్మరసం మధుమేహ రోగుల ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. దీనికి ప్రధాన కారణం నిమ్మకాయలో అధిక మొత్తంలో విటమిన్ సి ఉంటుంది. ఇది శరీరంలోని ఇన్సులిన్ స్థాయిలను తెలివిగా నిర్వహిస్తుంది. అలాగే ఇంతకు ముందు చెప్పినట్లుగా ఇందులో పుష్కలంగా ఉండే పెక్టిన్ అనే ఆరోగ్యకరమైన ఫైబర్ జీర్ణక్రియ ప్రక్రియను పెంచి రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది.

నిమ్మ తొక్కను ఎలా ఉపయోగించాలి?

నిమ్మకాయ నుండి రసాన్ని తీసిన తర్వాత దాని తొక్కను పారేయకుండా ఎండలో సరిగ్గా ఆరబెట్టి, ఆపై దానిని మెత్తగా, పొడిగా చేయాలి. అంతేకాదు రోజువారీ వంటల్లో కొద్దిగా నిమ్మతొక్కను తినడం అలవాటు చేసుకుంటే ఆరోగ్యానికి మంచిది. అంతే కాకుండా ఒక గ్లాస్ గోరువెచ్చని నీటిలో చిటికెడు ఈ పొడిని కలిపి తాగితే అనేక అనారోగ్య సమస్యలు దూరమవుతాయి.

కిడ్నీ పేషెంట్స్ ఎలాంటి ఆహారం తినాలంటే

కిడ్నీ సమస్యలతో బాధపడే వారికి ఎలాంటి ఆహారం అయితే మేలు చేస్తుంది.. ఎలాంటి ఆహారం తీసుకుంటే కిడ్నీల ఆరోగ్యం మరింత చెడిపోకుండా ఆరోగ్యంగా ఉంటారు.

స్ట్రాబెర్రీస్ : స్ట్రాబెర్రీస్ కేవలం బేస్ లోనే కాదు.. ఆరోగ్యానికి మేలు చేయడంలోనూ బ్రహ్మాండమైన ఆహార పదార్థం. స్ట్రాబెర్రీస్ పండ్లలో పొటాషియం తక్కువ మోతాదులో ఉండి, విటమిన్ సి, మాంగనీస్, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి.

ఆలివ్ ఆయిల్ : ఆలివ్ ఆయిల్ ఆరోగ్యానికి మంచిది. ఇందులో సహజంగా ఉండే పాలిఫెనాల్స్, ఓలిక్ యాసిడ్ పాటలో మంట తగ్గించేలా యాంటి ఇన్‌ఫ్లామేటరీగా పనిచేస్తాయి.

రెడ్ గ్రేప్స్ : రెడ్ గ్రేప్స్‌లో ఫ్లేవనాయిడ్స్ రక్తం చిక్కపడకుండా, గడ్డ కట్టకుండా ఉంచి శరీరంలో రక్త ప్రసరణ మెరుగుపడేలా చేస్తాయి.

ఫిష్ : ప్రోటీన్ ఫుడ్ తినాలని అనుకునే వారికి చేప మాంసం బైట్ ఛాయిస్. ఎందుకంటే చేపలో ప్రొటీన్స్ పుష్కలంగా ఉంటాయి. చేప మాంసం గుండెకు కూడా చాలా మంచిది. ఎందుకంటే చేప మాంసంలో గుండెకు మేలు చేసే ఒమెగా 3 ఫ్యాట్టీ యాసిడ్స్ ఉంటాయి.

వెల్లుల్లి : వెల్లుల్లితో కేవలం అద్భుతమైన రుచి మాత్రమే కాదు.. ఒంట్లో కొలెస్ట్రాల్‌ని తగ్గించే గుణం కూడా ఉంటుంది. అంతేకాకుండా వెల్లుల్లి యాంటీ ఇన్‌ఫ్లమేటరీగానూ పనిచేయడం విశేషం.

ఎగ్ వైట్ : కిడ్నీ సమస్యలతో బాధపడే వారు ప్రొటీన్ ఫుడ్ కోసం ఎగ్ వైట్ ఎంచుకోవచ్చు. ఎందుకంటే ఇందులో పొటాషియం తక్కువ మోతాదులో ఉండి ప్రొటీన్ ఎక్కువ మోతాదులో ఉంటుంది. అందుకే అప్పుడప్పుడు కేవలం ఎగ్ వైట్‌తో ఆమ్లెట్ కూడా ఎంజాయ్ చేయొచ్చు.

బ్లూ బెర్రీస్ : బ్లూ బెర్రీస్ పండ్లలో పొటాషియం తక్కువగా ఉండి యాంటీ ఆక్సిడంట్స్ అధిక మోతాదులో ఉంటాయి. అంతేకాకుండా ఇది యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ఫుడ్‌గానూ పనిచేస్తుంది.

కాలీఫ్లవర్ : కాలీఫ్లవర్‌లో ఉండే విటమిన్ సి ఫోలేట్, ఫైబర్ మీ శరీరంలోని వ్యర్థాలను చెయిపెట్టి తీసేసినంత గొప్పగా పనిచేయగలవు. కాలీఫ్లవర్‌లో ఉన్న మరో గొప్పతనం ఏంటంటే.. దీనిని పచ్చిగానైనా తినొచ్చు లేదా ఉడకబెట్టుకుని తినడం లేదా సూప్ కూడా తాగొచ్చు.

రెడ్ పెప్పర్స్ : ఎర్రటి మిరపకాయలు అంటే కేవలం కారం లాంటి కోసమే వంటల్లో యాడ్ చేసుకుంటారు అనే భావన ఉంది. కానీ ఇది కేవలం ఫ్లేవర్ కోసమే కాకుండా ఇందులోనూ పొటాషియం తక్కువ ఉండటంతో పాటు పోషక విలువలు కూడా ఉంటాయి. అయితే ఎక్కువ మోతాదులో తీసుకుంటే మళ్లీ ఇబ్బందులు తప్పవు.

క్యాబేజ్ : క్యాబేజ్ నిండా నీటి శాతంతో పాటు అధిక మోతాదులో ఫైబర్, పోషక విలువలు దాగి ఉంటాయి. అంతేకాకుండా ఒంటికి మేలు చేసే ఫైటోకెమికల్స్ కూడా ఉంటాయి.

షుగరు ఉన్నవారు ఇలాంటి స్వీట్లు తినండి

తీపిని ఆస్వాదించాలనుకునే డయాబెటిక్ రోగులుకొన్నిసార్లు చిన్న చిన్న పరిమాణంలో మిఠాయిలను తినవచ్చు. రక్తంలో చక్కెర నియంత్రణలో ఉన్నవారు మాత్రమే ఇది చేయాలి. చక్కెర నియంత్రణ లేని రోగులు స్వీట్ల జోలికి వెళ్లకూడదు. వారు తింటే షుగర్ లెవెల్స్ పెరుగుతాయి. మిఠాయిలు తినాలనిపించినప్పుడు రక్తంలో చక్కెర శాతం ఎంత ఉందో చెక్ చేసుకోవాలి.

షుగరు ఉన్నవారు స్వీట్లు తినే ముందు ఫైబర్ , ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ఆ తర్వాత కొవ్వు ,కార్బోహైడ్రేట్లు ఉన్న వాటిని తీసుకోవాలి. దీని తర్వాతే మిఠాయిలు తీసుకోవాలి. ఇలాంటి పద్ధతిని పాలో అవడంవల్ల షుగర్ మీద స్వీట్లు ఎక్కువ ప్రభావం చూపవు. తీపిని కూడా ఆస్వాదించగలుగుతారు. తీసుకున్న తీపి పదార్థాల పరిమాణం ఎక్కువగా ఉండకూడదు. లేదంటే మీకు హాని కలుగుతుంది.

ఎప్పుడూ ఖాళీ కడుపుతో స్వీట్లు తినకూడదు. షుగర్ లెవెల్ లో అకస్మాత్తుగా పెరగడానికి కారణం కావచ్చు. షుగర్ పేషెంట్లు టిఫిన్ చేసిన తర్వాత లేదంటే భోజనం చేసిన తర్వాతే తినాలి. దీనివల్ల రక్తంలో చెక్కెర శాతం అదుపులో ఉంటుంది. పొద్దున్నే స్వీట్స్ తినకూడదు. రాత్రివేళల్లో ఎక్కువమంది ఫంక్షన్లకు వెళుతుంటారు. షుగరు ఉన్నవారు రాత్రిపూట స్వీట్లు తినకూడదు. దీనివల్ల నిద్రకు ఇబ్బంది కలగడమే కాకుండా రాత్రిపూట పదే పదే మూత్రానికి వెళ్లాల్సి వస్తుంది. తర్వాతరోజు వాంతి చేసుకునే అవకాశం ఉంది. అందుకే రాత్రిపూట మిఠాయిలు తీసుకోకుండా ఉండాలి. డయాబెటిక్ రోగులు పాడి స్వీట్లను మాత్రమే తినాలి. కూల్ డ్రింక్స్, తీపి రసాలకు దూరంగా ఉండాలి. ద్రవ పదార్థాలు రక్తంలో చక్కెర శాతాన్ని వేగంగా పెంచుతాయి. టైప్ 1 డయాబెటిస్, ఇన్సులిన్ తీసుకునే వారు ఎలాంటి స్వీట్లు తీసుకోకూడదు.

ఒడిశా రైలు ప్రమాద బాధితుల సహాయం కోసం కంట్రోల్ రూం

విజయనగరం: ఒడిశాలోని బాలాసోర్ వద్ద నిన్న జరిగిన కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాద దుర్ఘటనలో జిల్లాకు సంబంధించిన వారి సమాచారాన్ని సేకరించి వారికి అవసరమైన అన్ని రకాల సహాయం అందించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోందని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ కె తెలిపారు. ప్రమాదంలో తమ కుటుంబాలకు సంబంధించిన వారు ఎవరైనా వుంటే ఆ వివరాలను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంకు తెలియజేయాలన్నారు. 08922-236947 ఫోన్ నెంబరుతో ఈ కంట్రోల్ రూం పనిచేస్తుందని జిల్లాకు సంబంధించిన వారు ఎవరైనా ఈ రైలు ప్రమాదంలో గాయపడి వున్నా సంబంధిత సమాచారం అందజేయవచ్చన్నారు.

జిల్లాలోని అన్ని మండలాల తహశీల్దార్‌లు, ఎంపిడిఓలు తమ పరిధిలో ఈ రైలులో ఎవరైనా ప్రయాణీకులు వున్నట్లయితే ఆయా సమాచారాన్ని వెంటనే సేకరించి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సమాచారం తక్షణం అందించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. రైలు ప్రమాద ఘటనపై ఎంపిడిఓలు, తహశీల్దార్‌లతో టెలి కాన్ఫరెన్సు ద్వారా జె.సి. శనివారం సమీక్షించారు. గ్రామ సచివాలయాల ద్వారా ఈ రైలులో ప్రయాణిస్తున్న జిల్లా వాసుల సమాచారాన్ని తక్షణం సేకరించి అందజేయాలన్నారు. గాయపడి వుంటే ఏ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారనే సమాచారం సేకరించి తెలియజేయాలన్నారు. ఘటనలో మృతిచెందిన వారి సమాచారం కూడా అందజేయాలని చెప్పారు.

రోగులను ప్రైవేటుకు తరలిస్తే కఠిన చర్యలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కేజీహెచ్‌కు వచ్చే రోగులను ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్‌లకు తరలిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ఎ.మల్లికార్జున హెచ్చరించారు. ఆయా క్లినిక్‌ల గుర్తింపును రద్దు చేయడంతో పాటు సంబంధిత వైద్యులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వైద్యులు పూర్తిస్థాయిలో కేజీహెచ్‌లో సేవలందించాలని, విభాగాధిపతులకు కేటాయించిన నిధులు ఖర్చు చేయాలని ఆదేశించారు. శుక్రవారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విభాగాధిపతులు హార్ట్ లంగ్ మిషన్ పనిచేయకపోవడం, న్యూరాలజీ వార్డులో ఎస్‌సీపీ, ఈఈజి యంత్రాలు మొరాయించిన అంశాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయా పరికరాల పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలును ఆసుపత్రి ఇన్‌ఛార్జి పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ డి.రాధాకృష్ణ వివరించారు. అనంతరం ఆసుపత్రిలో 15 అభివృద్ధి పనులకు రూ.1.10 కోట్లు, వైద్య పరికరాల కొనుగోలుకు రూ.కోటి కలెక్టర్ మంజూరు చేశారు. దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడారు. సమావేశం ఆర్వాత కలెక్టర్‌కు ఆసుపత్రి నర్సింగ్ సిబ్బంది శాలువా కప్పి సత్కరించారు. సమావేశంలో ఎ.ఎం.సి. ప్రిన్సిపల్ డాక్టర్ జి.బుచ్చిరాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జగదీశ్వరరావు, ఏపీఎంఎస్‌ఐడీసీ ఈఈ డీఏ నాయుడు, కమిటీ సభ్యులు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్‌లో పర్యావరణ ప్రదర్శన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2023 లో భాగంగా ఈరోజు ఆర్‌ఐఎన్‌ఎల్‌లో పర్యావరణ నిర్వహణ విభాగం అధ్యర్యంలో ప్లకార్డులు, బ్యానర్‌లతో ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2023 "బీట్ ప్లాస్టిక్ పొల్యూషన్" థీమ్‌ను ప్రచారం చేస్తూ రోడ్ షో నిర్వహించింది.

లెర్నింగ్, డెవలప్‌మెంట్ సెంటర్ మరియు అడ్మినిస్ట్రేషన్ భవనం ముందు జరిగిన కార్యక్రమంలో డిపార్ట్‌మెంట్ హెడ్ నేతృత్వంలోని పర్యావరణ నిర్వహణ విభాగానికి చెందిన 50 మందికి పైగా ఉద్యోగులు "మెరుగైన పర్యావరణం- ఉత్తమమైన భవిష్యత్తు , భూమిని రక్షించండి మొదలైనటు వంటి నినాదాలతో బీట్ ప్లాస్టిక్ కాలుష్యాన్ని అన్న సందేశాన్ని వ్యాపింప చేశారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2023లో భాగంగా ఆర్‌ఐఎన్‌ఎల్ ఎన్విరాన్మెంట్ మేనేజ్‌మెంట్ విభాగం అనేక కార్యక్రమాలు చేపడుతోంది.

ఆరిలోవలో పేర్కటించిన ఎమ్మెల్యే వెలగపూడి

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జివిఎంసి 9 వ వార్డు, సంజయ్ గాంధీ కాలనీ లో వెలసిన శ్రీ సాయిబాబా ఆలయ 6 వ వార్షికోత్సవం సందర్భంగా విశాఖ షిరిడీసాయి సంస్థాన్ నేతృత్వంలో బాబా బ్రహ్మోత్సవాలు ఆలయ ధర్మకర్త వి. ఉదయ లక్ష్మి చైర్మన్ బి.వి. రమణ కుమార్ అధ్యర్యంలో లోఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఈనెల 4వ వరకు ప్రత్యేక పూజలు, సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహకులు తెలిపారు. ఆహ్వానం మేరకు ముఖ్య ముఖ్యఅతిథిగా విశాఖ తూర్పునియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు శనివారం బాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆయనతోపాటు విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు, 9 వ వార్డు టిడిపి ఇంచార్జి బుడుమూరి గోవింద్, 12 వ వార్డు ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు, 12 వ వార్డు అధ్యక్షులు గాడి సత్యం, విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి పోలరావు, తూర్పునియోజకవర్గం ఐటీడీపి అధ్యక్షులు బాదరు బాలరాజు, టిడిపి సీనియర్ నాయకులు ఒమ్మి రాజు, పార్లమెంట్ యువత సెక్రటరీ ఫనింద్ర నాయుడు, కందుల దుర్గ, యాదడ గణేష్ ఆలయ నిర్వాహకులు భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

10వ వార్డులో వాలంటీర్లకు సన్మానం

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జివిఎంసి 10వ వార్డు లో వాలంటీర్లకు సన్మాన కార్యక్రమాన్ని వైకాపా వార్డు ఇన్చార్జ్ జగుపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త, వి ఎం ఆర్ డి ఏ చైర్ పర్సన్ అక్కరమాని విజయ నిర్మల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతో చక్కని సేవలు అందిస్తు, వాలంటీర్లు అందరూ ప్రజలకు సేవ చేస్తున్నారని వారి సేవను గుర్తించి సన్మానాలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ 2 కమిషనర్ కనకమహాలక్ష్మి, నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ మోహన్ రావు , అన్ని సచివాలయం కన్వీనర్, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

ఇ.వి.ఎం.లకు కొత్త గిడ్డంగి సిద్ధం

పరిశీలించిన జె.సి. మయూర్ అశోక్

విజయనగరం: జిల్లాలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను భద్రపరిచేందుకు నెల్లిమర్లలోని ప్రభుత్వ కార్యాలయాల సముదాయ ప్రాంతంలో నిర్మించిన నూతన గిడ్డంగి భవనాన్ని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ కె శనివారం పరిశీలించారు. ఈ భవనంలో ఉమ్మడి జిల్లా అవసరాలకు తగ్గట్టుగా 9 అసెంబ్లి నియోజకవర్గాలకు చెందిన ఇ.వి.ఎం.లు భద్రపరిచేందుకు భవనం పై అంతస్తులో తొమ్మిది గదులను నిర్మించడం జరిగిందని జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతి రావు జె.సి.కి వివరించారు. ఈ భవనానికి కల్పిస్తున్న భద్రత, సిసిటివిల ఏర్పాటు తదితర అంశాలను జె.సి. పరిశీలించారు. ఈ పర్యటనలో ట్రైని అసిస్టెంట్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్, డి.ఆర్.ఓ. గణపతిరావు, తహశీల్దార్ కె.వి.రమణ రాజు, మునిసిపల్ కమిషనర్ బాలాజి ప్రసాద్, ఎన్నికల విభాగం తహశీల్దార్ దేవప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్య విభాగంలో నీలవేణికి డాక్టరేట్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్య విభాగం పరిశోధక విద్యార్థిని బి.నీలవేణికి ఏయూ డాక్టరేట్ లభించింది. విభాగ ఆచార్యులు టి.పాలోన్ రాజు పర్యవేక్షణలో ' ఏ స్టడీ ఆన్ ద జాబ్ సాటిసిఫేక్షన్ ఆఫ్ టీచర్స్ అండ్ అకడమిక్ ఎచీవ్‌మెంట్ ఆఫ్ స్టూడెంట్స్ ఇన్ మోడల్ స్కూల్స్ ఆఫ్ నార్త్ కోస్టల్ డిస్ట్రిక్ట్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్' అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను నీలవేణి స్వీకరించారు.

9వ తేదీ వరకు తెలుగు రాష్ట్రాల్లో 12 రైళ్లు రద్దు

ఒడిశాలో జరిగిన రైలు ప్రమాదంతో పలు రైళ్లను రద్దు చేసారు. మూడు రైళ్లు ఢీ కొనటంతో భారీ ప్రాణ నష్టం జరిగింది. వెయ్యి మందికి పైగా క్షతగాత్రులు అయ్యారు. దేశంలో జరిగిన అతి పెద్ద అయిదు రైలు ప్రమాదాల్లో ఒది ఒకటిగా నిలిచింది. గత పదేళ్ల కాలంలో జరిగిన ఘోర ప్రమాదం కూడా ఇదే. సహాయక చర్యలు వేగవంతం చేసారు. ఇదే సమయంలో ఈ లైన్ మరమ్మత్తులకు ఈ నెల 9వ తేదీ వరకు సమయం పడుతుందని అధికారులు అంచనాకు వచ్చారు. ఈ క్రమంలో విజయవాడ డివిజన్ మీదుగా ప్రయాణించే పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే రద్దు చేసింది.

పలు రైళ్లు రద్దు : ఒడిశా రైలు ప్రమాదం కారణంగా పలు రైళ్లను ఈ రోజు నుంచి 12వ తేదీ వరకు రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. విజయవాడ-రాజమండ్రి(07459), రాజమండ్రి-విజయవాడ(07460), రాజమండ్రి-విశాఖపట్నం(07466), విశాఖపట్నం- రాజమండ్రి(07467), కాకినాడ పోర్ట్ -విశాఖపట్నం(17267).

విశాఖపట్నం- కాకినాడ పోర్ట్(17268), కాకినాడ పోర్ట్ - విజయవాడ(17258), విజయవాడ -కాకినాడ పోర్ట్(17257), గుంటూరు -విశాఖపట్నం(17239), విశాఖపట్నం - గుంటూరు(17240), విశాఖపట్నం- విజయవాడ(22701), విజయవాడ- విశాఖపట్నం(22702) ట్రైన్లను 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు రద్దు చేశారు.

అనేక రైళ్లు దారి మళ్లింపు : అదే విధంగా ఈశాన్యం నుంచి దక్షిణాదికి వచ్చే పలు రైళ్లను రద్దు చేయగా..మరి కొన్నింటిని దారి మళ్లించారు. ఈ రోజు దాదాపు 50 రైళ్లను రద్దు చేయగా.. 38 రైళ్లను దారి మళ్లించారు. హౌరా-తిరుపతి(20889), హౌరా-సికింద్రాబాద్(12703), హౌరా-హైదరాబాద్(18045) రైళ్లను రద్దు చేశారు. సికింద్రాబాద్-షాలిమార్(22850), వాస్కోడగామా-షాలిమార్(18048) రైళ్లను కటక్, అంగోల్ మీదుగా దారి మళ్లించనుండగా..

చెన్నై సెంట్రల్-హౌరా(12840) ట్రైన్‌ను జరోలి మీదుగా, బెంగళూరు-గువాహటి(12509) రైలును విజయనగరం, టిట్లాగఢ్, జార్సుగుడా, టాటా మీదుగా మళ్లించనున్నారు. హౌరా-పూరీ(12837), హౌరా-బెంగళూరు(12863), హౌరా-చెన్నై మెయిల్(12839), హౌరా-సంబల్‌పూర్(20831), సంత్రగాచి-పూర్(02837), కన్యాకుమారి-హౌరా(1266), చెన్నై సెంట్రల్-హౌరా(12842), బెంగళూరు- రైళ్లను నేడు రద్దు చేశారు.

ఆ రెండు రైళ్లల్లో ఏపీ ప్రయాణీకులు : కోరమండల్ ఎక్స్‌ప్రెస్?లో తెలుగు ప్రయాణీకులు ఉన్నట్లు రిజర్వేషన్ సమాచారం ఆధారంగా తెలుస్తోంది. కోరమండల్?లో విజయవాడ బయల్దేరిన ప్రయాణీకుల వివరాల కోసం ఆరా తీస్తున్నారు. విజయవాడలో 47, రాజమండ్రిలో 22, ఏలూరులో ఒకరు కలిపి మొత్తం 70 మంది ప్రయాణీకులు ఉన్నట్టు సమాచారం.

యశ్వంతపూర్ ఎక్స్ ప్రెస్?లోనూ తెలుగు ప్రయాణీకులు ఉన్నట్లు గుర్తించారు. 52 మందికి పైగా తెలుగు ప్రయాణీకులు ఉన్నట్లు తెలుస్తోంది. తిరుపతి, రేణిగుంట, చీరాల స్టేషన్లల్లో యశ్వంతపూర్ రైలులో ప్రయాణీకులు ఎక్కినట్టు వెబుతున్నారు. ప్రయాణీకుల వివరాలు సేకరిస్తున్న ఏపీ ప్రభుత్వం..ఇప్పటికే ఘటనా స్థలికి మంత్రి అమర్నాథ్ తో పాటుగా అధికారులను పంపింది.

శ్రుతి స్మృతి పురాణానాం ఆలయం కరుణాలయం
నమామి భగవత్పాద శంకరం లోక శంకరం

నేటి ప్రపంచం నిత్య సంక్షోభంలో కూరుకుపోతోంది. ధర్మానికి తగిన ప్రాముఖ్యత ఇవ్వనప్పుడు అది లోకంలో బాధలకు దారితీస్తుందని మన శాస్త్రాలలో స్పష్టంగా వివరించబడింది. వేదాలు ధర్మానికి మూలాధారం – వేదో అఖిలో ధర్మమూలం.

వేదో నిత్యం మధీయతాం
ధర్మం జిజ్ఞాస మానానాం ప్రమాణం పరమ శ్రుతిః ।

శ్లో॥ వేదశ్చేదక్షిణో వేదః వేదాధ్యాయీ సదా శివః ।
తస్మాత్సర్వ ప్రయత్నేన వేద మేవ సదా పఠేత్ ॥

సనాతనధర్మము నందు అత్యంత మౌలికమైన ప్రమాణంగా వేదాలను గుర్తిస్తారు. వేదములను శ్రుతులు అని అంటారు.

అందువల్ల, వేదాలు మానవాళికి ఒక ప్రధాన ఆశ, బాధల నుండి ఉపశమనం మరియు శాంతి మరియు సామరస్య జీవితాన్ని పెంపొందించడం కోసం దాని అన్వేషణలో ఉన్నాయి. ఈ సంపదను కాపాడుకోవడం మన సమిష్టి బాధ్యత.

ఏనం విందంతి వేదేన తస్మాద్వేదస్య వేదతా ఇష్టప్రాప్తి,
అనిష్టపరిహారయోః అలౌకిక ముపాయం యో గ్రన్థః కథయతి స వేదః

కావల్సిన వాటిని తీర్చి అక్కర్లేని వాటిని రాకూండా చేసే ఆధ్యాత్మిక ఉపాయములను ఏ గ్రన్థమైతే బోధిస్తున్నదో ఆ గ్రన్థమునకే వేదం అని పేరు.

శ్లో॥ కుక్షౌ తిష్ఠతి యస్యాసం వేదాభ్యాసేన జీర్యతే ।
కులం తారయతే తేషాం దశపూర్వం దశాపరమ్ ॥

అర్థం : ఎవరైతే వేదాభ్యాసము చేసే విద్యార్థులకు అన్నదానం చేస్తున్నారో ఆ అన్నము విద్యార్థి యొక్క ఉదరములో వేదము చదవటం వల్ల జీర్ణము అవుతుందో ఆ అన్నదానం చేయుట వలన వారి యొక్క కులము 'దశపూర్వం' పది తరాల ముందు వారు, 'దశాపరం' పది తరాల తరువాత వారూ తరిస్తారు. అంటే వేదమును చదివించిన వార్లకు (వేద విద్యాలయ నిర్వహణకు తోడ్పడినవార్లకు), గురువు యందు శ్రద్ధాభక్తులతో ఉండి చదివిన వార్లకు, తను అభ్యసించిన విద్యను తన గురువు గారి వలె శ్రద్ధాభక్తులతో అధ్యాపక వృత్తి ద్వారా వేద విద్యను వ్యాప్తి చేసినవారికి ముక్తి కలుగుతుంది.

వాశిష్ఠ, కపిలాది మహర్షుల చేత పునీతము చేయబడిన అనేక మహనీయుల జన్మస్థానమై నరసింహ క్షేత్రముగా పేర్కొనబడిన నరసాపురం పట్టణము నందు లోక క్షేమార్థం సర్వజనుల శుభముల కొరకు అన్ని ధర్మములకు మూలమైన వేదముల ఉద్ధరణకై మన పట్టణము నందు వేద విద్యాలయము బ్రహ్మశ్రీ డాక్టర్ వాగంటి కోటేశ్వర శర్మ గారి దివ్యమైన ఆశీస్సులతో, పెద్దల ఆశీర్వాదములతో మరియు పట్టణ పురోహితులైన బ్రహ్మశ్రీ అంగర సత్యనారాయణ గారి ప్రోత్సాహంతో స్థాపించి నిర్వహింప సంకల్పించడమైనది

ఇందులకై అందరి సహాయ, సహకార, సలహాలు అర్థించడమైనది.

ప్రాచీన గురుకుల పద్ధతిలో ఉచితముగా భోజన, వసతి ఏర్పాట్లు చేసి వేద గురువులచే శ్రీ కృష్ణ యజుర్వేదం నేర్పించి వేదమాత అనుగ్రహముచే వేద పండితులుగా తీర్చి దిద్దాలనే సత్సంకల్పంతో ఉన్నాము.

యుసిడి పనులకు అక్కరమానిచే శంకుస్థాపన

అరిలోవ, (విశాఖ సమాచారమ్): జీఏంసీ 16 వార్డులో స్థానిక కార్పొరేటర్ మొల్లి లక్ష్మి అప్పారావు ఆధ్వర్యంలో గడపగడపకి మన ప్రభుత్వం నిధులతో సుమారు 20 లక్షలు వ్యయంతో యుసిడి పనులను శంకుస్థాపన విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా సచివాలయంలో అభివృద్ధి పనులు కోసం 20 లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందని గతంలో ఈ ప్రాంతంలో వర్షతించినప్పుడు అధిక జనాభా స్థానికంగా యుసిడి మరమ్మత్తులు చేపట్టాలని వినతి పత్రాలు అందజేశారు. వెంటనే గడపగడపకి నిధుల ద్వారా ఆ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా అధ్యక్షులు చొల్లంగి నాగేశ్వరరావు, ఓమ్మి పోలరత్నం, మీసాల ప్రదీప్, బొట్ట గణేష్, పల్లా తిరునాథ్, ఏ ఈ రెహమాన్, గ్రామ పెద్దలు తదితరులు హాజరయ్యారు.

కోదండరామ ఆలయ విగ్రహప్రతిష్ట

గాజువాక, (విశాఖ సమాచారమ్): మింది రామ్ నగర్ కమిటీ పెద్దల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండరాముని ఆలయ విగ్రహ ప్రతిష్ట వేదపండితుల సమక్షంలో జరిగింది. అనంతరం సీతారాముల కళ్యాణం స్థానిక కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్ దంపతులు జరిపించారు. కమిటీ పెద్దలు ఈటి శ్యామలరావు, జనారధనరావు, రాజు తదితరుల ఆహ్వానం మేరకు గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు బీజేపి నాయకులు అప్పలరాజు ,గూటూరు శంకరరావు తదితరులు శ్రీకోదండరాముని దర్శనం చేసుకున్నారు. ఆలయ అభివృద్ధి నిమిత్తం తనవంతు సహాయంగా కమిటీ పెద్దలకు పదివేల రూపాయలు విరాళం అందజేసినట్లు నరసింగరావు తెలిపారు.

నేత్రపరంగా శ్రీ దుర్గమ్మ అమ్మవారి వార్షికోత్సవం

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): నక్కపల్లి మండలం మనబాల వాని పాలెం గ్రామంలో శనివారం ఉదయం కుంకుమ పూజలు ఘనంగా జరిగాయి వార్షకోత్సవం సందర్భంగా భక్తులు తెల్ల వారుజామునుంచి అమ్మ వారిని కార్యక్రమం లు చుచుటకు వచ్చారు. గ్రామ పెద్దల సహాయ సహకారం లతో ప్రసాద వితరణ అన్నసమారాధన భారీ గా జరిగింది. కమిటీ సభ్యులు వారం రోజులు నుంచి కష్టపడి పనిచేసారు గుడిని సర్వంగసుందరం గా తయారు చేసారు హై వే అనుకుని ఉండటం తో వాహనదులకు కూడా వచ్చి తీర్థ ప్రసాదం లు తీసుకొని అమ్మ ను దర్శనం చేసుకున్నారు సుమారు 6000మంది కి భోజనాలు ఏర్పాటు చేశామని కమిటీ సభ్యులు తెలిపారు.ఈకార్యక్రమం లో కమిటీ సభ్యులు మనబాల తాతారావు, గొర్ల శ్రీనివాస్, కొర్ర రమణ, జి సత్తిబాబు, రవి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

మంత్రులకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ ఫార్మా సిటీలో అజకో బయో పోర్ ఫార్మా యూనిట్ 2 ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి బొత్స సత్యనారాయణ మరియు కరుమూరి వెంకట నాగేశ్వరరావు ను పెందుర్తి ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్ శనివారం పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు. వీరితోపాటు రాష్ట్ర సీఆసీ సభ్యులు సైలా శ్రీనివాసరావు, జడ్పిటిసి ఏఎస్ రాజు, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వాంబే కోలనీలో అన్నదానం

గాజువాక, (విశాఖ సమాచారమ్): 65 వ వార్డు వాంబే కాలనీ కొండపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం లో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో (ఉద్యోగ విరమణ) సందర్భంగా మిత్తన అప్పల రెడ్డి,శ్రీమతి లక్ష్మి, తుమ్ములూరు విజయ్ కుమార్ రమణి దంపతులు వారి ఆర్థిక సహ యంతో ఆలయ చైర్మన్, శ్రీ శ్రీ శ్రీలక్ష్మీ నరసింహస్వామి ట్రస్ట్ మెంబర్ 76వ వార్డు వైసీపీ ఇన్ చార్జ్ దొడ్డి రమణ నేతృత్వంలో అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఆలయ కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఆలే కమిటీ వారు అన్న సమారాధనలో పాల్గొనడం నా అదృష్ట మని అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయి అన్నారు. శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి కరుణాకటాక్షాలు మనం దరిపై ఉండాలని స్వామి వారిని వేడుకుందాం అన్నారు. అభివృద్ధి కోసం విరాళాలు ఇవ్వాలనుకున్న దాతలు ఆలయ కమిటీ వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది ఈ కార్యక్రమంలో దంతులురు నాగరాజు, చంద్రకళ్ళ, గౌరుసు రామలక్ష్మి, బొబ్బిలి స్వాతి, రత్నం,పండూరి రామారావు,పండూరి సత్యవతి, లోవరాజు, సావిత్రి, లక్ష్మి, నాగమణి, రుపా, పద్మ, కవిత, చాందిని, వరలక్ష్మి, సాజన్ సింగ్, దశరథ్ సింగ్, అనార్కాళి తదితరులు అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.

తెలుగురాష్ట్రాల ఎన్నికల్లో కీలక హామీగా ఫ్రీ బస్ జర్నీ ?

కర్ణాటక ఎన్నికల్లో సంచలన విజయాన్ని సాధించిన కాంగ్రెస్ పార్టీకి కలిసి వచ్చిన ఎన్నికల హామీల్లో ఒకటి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. ఈ నినాదం మహిళల్ని పెద్ద ఎత్తున ఆకర్షించటమే కాదు.. దీనికి అయ్యే ఖర్చుతో పోలిస్తే.. మిగిలిన సంక్షేమ కార్యక్రమాలకు భారీగా ఖర్చు పెట్టాల్సి వస్తుందన్న మాట వినిపిస్తోంది. ఖర్చు తక్కువ.. ప్రచారం ఎక్కువ. దీనికి తోడు మహిళల మనసుల్ని దోచుకోవటం ద్వారా.. వారి ఓట్లను ఖాయంగా పొందొచ్చన్న భావన ఇప్పుడు ఏపీలోని రాజకీయ పార్టీల ఆలోచనగా చెబుతున్నారు.

దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే.. రెండు తెలుగు రాష్ట్రాల్లో అమలు చేసే సంక్షేమ పథకాలు భారీగా ఉంటాయన్న సంగతి తెలిసిందే. వినూత్నంగా.. ఒక సెక్షన్ ఓటర్ల మనసుల్ని దోచేందుకు ఉచిత బస్సు ప్రయాణం హామీ పనికి వస్తుందన్న భావన ఎక్కువ అవుతోంది. కర్ణాటకల ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఈ హామీ ఎన్నికల విజయంలో కీలకంగా మారిన నేపథ్యంలో.. రానున్న ఏడాది వ్యవధిలో జరిగే తెలంగాణ.. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఈ హామీ కీలకంగా మారుతుందని చెబుతున్నారు.

ఫ్రీ అన్న ఉద్దేశంతో మహిళలు అదే పనిగా బస్సుల్లో ప్రయాణించే వీలు ఉండదన.. మిగిలిన సంక్షేమ పథకాలు కొన్ని వర్గాలకు.. కొందరికి మాత్రమే పరిమితం కావటం.. అందుకు భిన్నంగా మహిళలు మొత్తానికి ఈ పథకం అమలు కావటం.. ఆ వర్గం వారి ఓట్లను ఆకర్షించే వీలుందని చెబుతున్నారు. మొత్తం ఓట్లలో యాభై శాతానికి కాస్త అటు ఇటుగా ఉండే నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో నిర్వహించే అసెంబ్లీ ఎన్నికల్లో ఈ హామీ ఖాయమని చెబుతున్నారు. కర్ణాటకలో ఇచ్చిన హామీకి కాస్తంత అప్ గ్రేడ్ చేసి.. పెద్ద వయస్కులకు (60 ఏళ్లు దాటిన వారికి) ఉచిత ప్రయాణం అని పేర్కొంటే.. మరింత త్వరగా ఆకర్షించే వీలు ఉంటుందంటున్నారు.

స్లీపర్.. ఏసీ బస్సుల్లోనూ ఈ వర్గాల వారికి యాభై శాతం రాయితీ ఇస్తామని చెబితే.. పెద్ద ఎత్తున ఓట్లు పడేందుకు వీలు ఉంటుందన్న మాట వినిపిస్తోంది. రోడ్డు రవాణా సంస్థను సమర్థంగా నడపాలే కానీ ఈ ఉచిత హామీతో ప్రభుత్వం మీద పడే భారం తక్కువే అన్న మాట వినిపిస్తోంది. మొత్తంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉచిత బస్సు ప్రయాణ హామీని రాజకీయ పార్టీలు ప్రకటించేందుకు వీలుగా చర్చలు జరుగుతున్నట్లుగా చెబుతున్నారు. ఇప్పటికే ఏపీ విపక్ష నేత.. టీడీపీ అధినేత చంద్రబాబు మహానాడు సందర్భంగా ప్రకటించిన ఉచితాల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రకటించటం తెలిసిందే.

14 ఏళ్ల క్రితం ఇదే ఫైడే.. అదే టైంలో.. ఆ స్టేట్ లో.. అదే ట్రైన్ లో!

యాదృచ్ఛికమే కావొచ్చు. కానీ.. పోరికల్ని చూస్తే నణుకు పుట్టడమే కాదు. శుక్రవారం కోరమండల్ ఎక్స్ ప్రెస్ ట్రైన్ లో ఎక్కాలంటే ప్రయాణికులు వణికి పోతారేమో? నిన్న (శుక్రవారం) రాత్రి ఒడిశాలో చోటు చేసుకున్న ఘోర రైలు ప్రమాదం గురించి తెలిసిందే. వేగంగా వెళుతున్న ట్రైన్.. వేరే లైన్ లో ఆగి ఉన్న గూడ్స్ రైల్ ను ఢీ కొనటం.. ఆ వెంటనే బోగీలు గాల్లోకి లేచి.. కిందపడిపోవటం కొన్ని నిమిషాల్లోనే బెంగళూరు - హౌరా ఎక్స్ ప్రెస్ రైలు ఆ బోగీల్ని ఢీ కొని పట్టాలు తప్పటం తెలిసిందే. ఈ ఉదంతంలో గంటలు గడిచేకొద్దీ.. మరణించిన వారి సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది.

ఇదిలా ఉంటే.. పద్నాలుగేళ్ల క్రితం ఇలాంటి శుక్రవారం వేళ.. ఇంచుమించు అదే టైంలో.. అదే కోరమండల్ ఎక్స్ ప్రెస్ ప్రమాదానికి గురైన ఉదంతం గురించి తెలిసిన వారంతా షాక్ తింటున్నారు. పద్నాలుగేళ్ల క్రితం అంటే 2009 ఫిబ్రవరి 13న ఒడిశాలో కోరమండల్ ఎక్స్ ప్రెస్ ప్రమాదానికి గురైంది. ఆ రోజున జరిగిన ప్రమాదం కూడా రాత్రి ఏడున్నర నుంచి ఏడు గంటల నలభై నిమిషాల వేళలోనే జరిగిందని గుర్తు చేసుకుంటున్నారు.

అప్పుడు కోరమండల్ ఎక్స్ ప్రెస్ వేగంగా జైపుర్ రోడ్ రైల్వే స్టేషన్ దాటుతున్న వేళ ట్రాక్ మారే సమయంలో అదుపు తప్పి పట్టాల్ని తప్పటంతో బోగీలు పక్కకు పడిపోయాయి. ఇంజన్ మరో ట్రాక్ మీద పడిపోయింది. ఆ సమయంలో 16 మంది దుర్మరణం చెందితే.. తాజా ఉదంతంలో మాత్రం అంతకు 200 రెట్లకు పైనే మరణాల సంఖ్య ఉండటం గమనార్హం. తాజా ప్రమాదం నేపథ్యంలో నాటి ప్రమాదాన్ని గుర్తు చేసుకుంటున్న వారు.. యాదృచ్ఛికంగా జరిగినట్లుగా కనిపిస్తున్న అంశాల్ని చూసి విస్మయానికి గురవుతున్నారు.

అనకాపల్లి చెర్లోపల్లి ల్యాండ్ పూలింగ్‌పై చర్యలకు వినతి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి చెర్లోపల్లి ల్యాండ్ పుల్లింగ్ పూర్తి చేయడానికి చర్యలు తీసుకొని రైతులకు అభివృద్ధి చేసిన ప్లాటులను అప్పగించాలని అనకాపల్లి వ్యవసాయదార్ల సంఘం అధ్యక్షులు మాజీ మంత్రివర్యులు వైయస్సార్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్ర రావు విశాఖపట్నం జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున రావును కోరారు. జిరాయితీ భూముల ల్యాండ్ పుల్లింగ్ రైతుల అభ్యర్థన మేరకు రైతులతో కలసి కలెక్టర్ దృష్టికి అనకాపల్లి ల్యాండ్ పుల్లింగ్ సమస్యలను వివరించారు. గత 16 సంవత్సరాలుగా రైతులు ఏఎంఆర్‌డిఏ వారికి 2007 సంవత్సరం నుండి జి పి ఏ రిజిస్ట్రేషన్లు చేసి 61:39శాతంపై అప్పగించి ఉన్నారు. రైతులకు జరిగిన అగ్రిమెంట్ ప్రకారము ఎకరాకు 1800 గజాలు అభివృద్ధి చేసి రైతులకు అందించవలసి ఉన్నది .రైతుల దగ్గర నుండి సేకరించిన భూములలో సుమారు ఎనిమిది నేల నుయ్యి లు తో పాటు ఆరు ఎకరాల 41 సెంటు జిపిఏ చేయవలసి ఉండని చెప్పారు కరోనా రెండు సంవత్సరములు కాలంలో జి.పి.ఏ నిమిత్తం రైతుల నుండి తీసుకున్న డాక్యుమెంట్స్ రిజిస్ట్రేషన్ చేయించలేక పోయారు. రైతులు ఎంతో ఆనందంగా తమ భూములను ల్యాండ్ పూలింగ్ కు అప్పగించిన గతంలో పూడా కమిషనర్ కోటేశ్వర రావు అధికారులుకు సహకరించలేకపోయారు. 16 సంవత్సరములు తమ భూములో పంటలు వేయనీయకుండా, రాబడి లేక తీరని నష్టానికి గురి అయ్యారు. 55 ఎకరాల ల్యాండ్ పుల్లింగ్ భూములను అర్బన్ డెవలప్మెంట్ లేఅవుట్ యాక్ట్ ప్రకారం సుమారు కోటి 76 లక్షలు తో రోడ్లు, కాలువలు నిర్మాణం చేసి ఉన్నారు కానీ లేఅవుట్ మాత్రము పూర్తిస్థాయిలో నేటికీ పూర్తి చేయలేకపోయారని కలెక్టర్ కి విన్నవించారు .ఈ విషయమై కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున్ రావు బదులిస్తూ రైతులకు జరిగిన అసౌకర్యానికి ఇబ్బంది నష్టములకు గురి అయినప్పటికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారము ఆ రోజుల్లో సెంటు కి 18 గజాలు ఒప్పుకున్నప్పటికీ ఇప్పటి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం అగ్రిమెంట్ ప్రకారము సెంటుకు 18 గజాలు కాకుండా, కూడా వారికి లాభం తక్కువగా ఉన్నందున లేఅవుట్ అభివృద్ధి విపరీతంగా పెరిగినందువల్ల రైతులు సహకరించి ల్యాండ్ పుల్లింగ్ రైతులు వాటాను తగ్గించుకోవాలని కోరారు అందుకు రైతులు బదులిస్తూ 16 సంవత్సరములుగా పంటలు వేయకుండా మారాబడిని రాకుండా చేసిన పూడా అధికారుల చర్యల వల్ల మేము నష్టపోయామని అప్పటి ల్యాండ్ విలువలకు నేటి ల్యాండ్ విలువలకు వ్యత్యాసం ఉన్నందువల్ల సెంటుకు 18 గజాలు కాకుండా హెచ్చుగా ఇప్పించాలని రైతులు అభ్యర్థించారు కలెక్టర్ రైతుల ను ఉద్దేశించి మీమాటలను ఏకీభవిస్తు రైతులకు నష్టము లేకుండా రైతుల కోరిన పాత ఒప్పందం ప్రకారము ప్లాట్లు ఇవ్వడానికి అంగీకరించారనీ రైతులు తెలిపారు. త్వరలోనే ల్యాండ్ పూలింగ్ చర్యలను మొదలుపెట్టి మీకు అందజేస్తామని మిగిలిన రైతుల యొక్క భూములను కూడా పూడా కు జిపీఏ చేయించాలని చెబుతూ తదుపరి రైతుల వాటా అందిస్తాం అని వీరభద్రరావుతో అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో రైతులతో జరిగిన సమావేశం నకు హాజరైన వారిలో జిపీఎంసీ 80 వార్డు ఇంచార్జ్ కొణతాల భాస్కరరావు ఎల్లూరి రాము, బుద్ధ రమణాజి, కర్రి దివాకర్ రావు,బీశెట్టి కృష్ణ అప్పారావు, కాంగ్రేసుల విశ్వేశ్వరరావు, కొణతాల భాస్కరరావు, కాంగ్రేసుల సూరిబాప్పారావు, కాంగ్రేసుల నూకరాజు, టి.జనార్ధనరావు మరియు రైతులు పాల్గొన్నారు.

ప్రముఖ కమ్యూనిస్ట్ నాయకుడు రావి నారాయణరెడ్డి జయంతి (జూన్ 4)

తెలంగాణ సాయుధపోరాట యోధుడు, ప్రజానాయకుడు అయిన రావి నారాయణరెడ్డి నల్గొండ జిల్లా భోన్ గిరి సమీపంలోని బొల్లేపల్లి లో 1908 జూన్ 4న జన్మించారు. గాంధీజి ఆలోచనా విధానం ఉత్తేజపరచడంతో రాజకీయాల్లో అడుగుపెట్టారు. 1927లో భూస్వాముల పెత్తందారీ తనాన్ని వ్యతిరేకించారు. 1931లో హరిజన సేవాసంఘం స్థాపించి 1938 వరకు విజయవంతంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవిని నిర్వహించారు. 1934లో మహాత్ముని తెలంగాణ ప్రాంతానికి తీసుకుని వచ్చి ప్రజల్లో స్వాతంత్య ఉద్యమ బీజాలను నాటారు. ఉప్పు సత్యాగ్రహం తరువాత ఆంధ్ర మహాసభ స్థాపనలో ప్రముఖపాత్ర పోషించారు. గాంధీజితో కలిసి హరిజన సేవాసంఘానికి నిధులు వసూలుచేసి దళితులకోసం వంద పాఠశాలలు, రెండు వసతి గృహాలు ఏర్పాటుచేశారు. కాంగ్రెస్ సత్యాగ్రహోద్యమంలో తెలంగాణ నుండి జైలుకి వెళ్లిన తొలి వ్యక్తిగా గుర్తింపు పొందారు. నెహ్రూజి సోషలిస్టు భావాలతో మొదలై 1939 నాటికి కమ్యూనిస్ట్ అయ్యారు. హైదరాబాద్ రాష్ట్ర కమ్యూనిస్ట్ పార్టీ వ్యవస్థాపక సభ్యునిగా గ్రామాలలో ఆ పార్టీకి పునాదులు వేశారు. కృష్ణాజిల్లా కంకిపాడులో ఆచార్య రంగా ఆధ్వర్యంలో నడిచిన రాజకీయ పాఠశాలలో బద్దం ఎల్లా రెడ్డి, పి. హనుమయ్యలతో కలిసి శిక్షణ పొందారు. 1940లో కిసాన్ సభ ఏర్పాటు చేశారు. దీన్ని నిజాం ప్రభుత్వం నిషేధించింది. అయితే ఆంధ్ర మహాసభలో చేరి రైతు కూలీల సమస్య పై పోరాటం సాగించారు. ఆంధ్ర మహాసభ కార్యక్రమాలలో పిరివిగా పాల్గొని 1941లో నల్గొండ జిల్లా చిలుకూరులో జరిగిన ఎనిమిదవ నిజాం రాష్ట్ర ఆంధ్ర మహాసభకు, 1944లో భువనగిరిలో జరిగిన ఆంధ్ర మహాసభకు అధ్యక్షులుగా భాధ్యతలు వహించారు. ఈ భువనగిరి సభలోనే అతివాద,మితవాద వర్గాల మధ్య అభిప్రాయబేధాలు ఏర్పడి ఆంధ్ర మహాసభ రెండుగా చీలిపోయింది. ఒకటి జాతీయ ఆంధ్ర మహాసభ కాగా, రెండవది కమ్యూనిస్టు ఆంధ్ర మహాసభ. 1946లో అజ్ఞాతంలోకి వెళ్లి సాయుధపోరాటం చేశారు. 1951 వరకు అజ్ఞాతంలో ఉన్నారు. తన యాచల్ పందల ఎకరాల వ్యవసాయ భూమిని పేదలకు పంపిణీ చేశారు. 1951లో నిజాం ప్రభుత్వం రావి నారాయణ రెడ్డిని అరెస్టుచేసింది. 1952-57, 1962-66 ల కాలంలో లోక్ సభ సభ్యునిగాను, 1957-62 శాసన సభ్యునిగాను ఉండి ప్రజాసమస్యలపై గళమెత్తారు. 1952 ఎన్నికల్లో పార్లమెంట్ సభ్యుడిగా భోన్ గిరి నుండి పోటీచేసి నెహ్రూ కంటే అధిక మెజారిటీతో గెలుపొంది దేశం దృష్టిని ఆకర్షించారు. భారతీయ ఎన్నికల చరిత్రలో ఇదొక రికార్డ్. ఆయన సేవలకు గుర్తింపుగా ఆంధ్రవిశ్వవిద్యాలయం 1978లో కళాప్రపూర్ణ బిరుదు ప్రధానం చేసి సత్కరించింది. ఆయన జీవిత విశేషాలు తెలుగు విశ్వ విద్యాలయం ఒక డాక్యుమెంటరీ చిత్రం సైతం రూపొందించింది. ఆయన కుమార్తె రావి భారతి ప్రముఖ కవయిత్రి, విద్యావేత్త. వీర తెలంగాణ...నా అనుభవాలు-జ్ఞాపకాలు అనే గ్రంథం వీరి పోరాటపటిమని చెప్పకనే చెబుతుంది. 1991 సెప్టెంబర్ 7న ఆయన మరణించారు.

డా.జొన్నకూటి ప్రమోద్ కుమార్
9490833108, పైడిమెట్ట.

రాజమండ్రి బిగ్ బాస్కెట్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు

రాజమండ్రి, (విశాఖ సమాచారమ్): 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ చదువుకొని 45 సం.రాల లోపు పురుషులకు బిగ్ బాస్కెట్ కంపెనీ నందు పార్ట్ టైం/ఫుల్ టైం డెలివరీ ఎగ్జిక్యుటివ్ గా రాజమండ్రి మరియు పరిసర ప్రాంతాలలోని పనిచేయడం కొరకు సిబ్బంది కావలెను. నెలకి 25 వేల నుండి 40 వేలు వరకు సంపాదించుకొనే అవకాశం.

ఆసక్తి గల అభ్యర్థులు ఇంటర్వ్యూ కొరకు సంప్రదించండి : 7799090545 , 9154762596

టీడీపీ బాబి జన్మదిన వేడుకలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు అన్నపూర్ణ బ్యాంక్ మాజీ చైర్మన్ కర్రి గోవింద్ సత్యనారాయణ, మాజీ వెంకట సన్యాసినాయుడు (బాబి) జన్మదినోత్సవ వేడుకలు అటహాసంగా జరిగాయి. తుమ్మపాల బంగారురాజు కళ్యాణ మండపంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో మాజీ మంత్రి విశాఖ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, అనకాపల్లి మాజీ శాసనసభ్యుడు ఏలా సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు పాల్గొన్నారు. వీరి సమక్షంలో బాబి జన్మదిన కేకును కట్ చేశారు. బాబికి గంటా కేకు తినిపించారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ తుమ్మపాల సర్పంచ్ గా గ్రామ అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. ఇలాగే జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవాలని ఆయన బాబికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి తూర్పు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు పలకా రాము, వెంపరాల శర్మ,పుగ్గిన నరసింగరావు, పలక సత్యనారాయణ, అప్పికొండ వెంకటరావు, మాధవ%శి% శెట్టి నీలబాబు కొట్ట బాలాజి ,నడిపల్లి గణేష్, బొడ్డపాటి చిన్న రాజారావు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ప్రారంభం

విజయవాడ: గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. 6,455 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరుకానున్నారు. అభ్యర్థులకు ఉదయం 8:30 గంటల నుంచి 9:30 గంటలలోపు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి ఇవ్వనున్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష జరగనుంది. జూన్ 10 వరకు ఈ పరీక్షలు కొనసాగుతాయి.

ఈసారి ఆఫ్ లైన్ లోనే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 10 జిల్లాల్లో 11 పరీక్షా కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాలను ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్, ఏపీపీఎస్సీ సెక్రటరీ జె.ప్రదీప్ కుమార్ పరిశీలించారు. మాస్ కాపీయింగ్‌కు అస్కారం లేకుండా అధికారులు పకర్బందీ చర్యలు చేపట్టారు. పూర్తి సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షల నిర్వహణ జరగనుంది. పరీక్షా కేంద్రాల్లోని సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్‌తో అనుసంధానం చేసినట్లు అధికారులు తెలిపారు.

అభ్యర్థులకు బయోమెట్రిక్‌తో పాటు తొలిసారి ఫేస్ రికగ్నైజేషన్ విధానం అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఇందుకోసం 70 బయోమెట్రిక్ పరికరాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 290 మంది దివ్యాంగులు పరీక్ష రాయనున్నారు. ఇందులో 58 మంది దివ్యాంగులు స్క్రైబ్స్ కు అనుమతి కోరారు. ఇందుకోసం తగిన ఏర్పాట్లు చేసినట్లు అధికారులు చెప్పారు.

జీవీఎంసీ కార్మికులకు టోపీలు పంపిణీ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్వచ్ఛ భారత్ లో భాగంగా 82వ కార్పొరేట్ వార్డ్ పరిధిలో ఉన్న పారిశుధ్య కార్మికులు ఎండ తీవ్రత బారిన పడకుండా జీవీయంసీ వారి సహకారంతో టోపీలను వైఎస్ఆర్సీపి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ, సిబ్బంది కార్మికులు పాల్గొన్నారు

ఈ నెల 5 నుండి ఇంటెన్సిఫైడ్ డయేరియా కాంపెయిన్

విజయనగరం: డయేరియా తో ఏ ఒక్కరూ మరణించకూడదని డయేరియా పై ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.ఎస్.భాస్కర రావు తెలిపారు. శనివారం ఆయన ఛాంబర్ లో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 5 నుండి 17 వరకు జరిగే ఈ ప్రత్యేక కాంపెయిన్ లో ఆశ, ఏ.ఎన్.ఎం లు ఇంటింటికి వెళ్లి ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లను అందజేస్తారని అన్నారు. అదే విధంగా 5 సమత్సరముల లోపు పిల్లలకు డయేరియా రాకుండా వారి తల్లులకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. డయేరియా రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వస్తే ఎటువంటి చర్యలు తీసుకోవాలనే అంశాల పై అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. ఎవరికైనా సివియర్ డయేరియా ఉంటే సమీప సి హెచ్ సి లేదా పి హెచ్ సి లకు రిఫర్ చేయాలని అన్నారు. తీవ్రమైన ఎండలకు వడ దెబ్బ తగలకుండా గొడుగును వాడడం, చేనేత వస్త్రాలు ధరించడం చేయాలని తెలిపారు. వడదెబ్బ వలన ఎవరైనా కోమా లోకి వెళితే వారికి నీరు తాగించకూడదని, చల్లని ప్రదేశం లో ఉంచి వైద్యం అందించాలని తెలిపారు.

కోరమాండల్ ప్రమాదంపై సీఎం సమీక్ష

అమరావతి: ఒడిశా రైలు ప్రమాద ఘటనపై సీఎం వైయస్.జగన్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సీఎంఓ కార్యాలయ అధికారులతో కలిసి.. ఈ ప్రమాద ఘటనపై ఆయన సమీక్షించారు. తాజా సమాచారం ప్రకారం 237 మంది చనిపోయారని అధికారులు తెలిపారు. క్షతగాత్రుల సంఖ్యకూడా భారీగా ఉందని వివరించారు.

సీఎం ఆదేశాలమేరకు తీసుకున్న చర్యలను అధికారులు వివరించారు.

ప్రమాద ఘటన జరిగిన ప్రాంతం పరిధిలోని డీఆర్ఎం అధికారి నుంచి సమాచారం తెప్పిస్తున్నామని అధికారులు వెల్లడించారు.

అలాగే ఒడిశా ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులతో కూడా నిరంతరం టచ్‌లో ఉన్నామని వెల్లడించారు.

పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ నేతృత్వంలో ముగ్గురు జఎఎస్ అధికారులతో ఒక బృందాన్ని ప్రమాదం జరిగిన బాలాసోర్ ప్రాంతానికి పంపించాలని సీఎం ఆదేశించారు.

మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌తోపాటు సివిల్ సప్లైస్ కమిషనర్ అరుణ్ కుమార్ విశాఖలో కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ ఆనంద్, శ్రీకాకుళం జాయింట్ కలెక్టర్ నవీన్‌లతో కూడిన బృందం వెళ్లారని అధికారులు తెలిపారు.

ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో కూడా ఎంక్వైరీ విభాగాలను ఏర్పాటుచేయాలని సీఎం ఆదేశాలతో అమేరకు కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చామని అధికారులు తెలిపారు.

రైల్వే అధికారులనుంచి అందిన ప్రయాణికుల పరిస్థితులపై ఆరాతీయడానికి, అలాగే ఎవరైనా ప్రయాణికుల బంధువులు, వారి సంబంధీకుల నుంచి సమాచారం వస్తే వెంటనే స్పందించేలా ఈ ఎంక్వైరీ విభాగాలు పనిచేయాలని సీఎం ఆదేశించారు.

దీంతో పాటు ఒడిశా సరిహద్దులకు సమీపంగా ఉన్న శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం తదితర జిల్లాల్లో అవసరమైన పక్కలో అంబులెన్స్‌లు పంపించడానికి సిద్ధంగా ఉంచాలని సీఎం ఆదేశించారు.

క్షతగాత్రులకు అవసరమైన పక్కలో ఉత్తమ వైద్యం అందించడానికి విశాఖ సహా ఒడిశా సరిహద్దుల్లోని ఆస్పత్రులను సన్నద్ధంగా ఉంచాలని కూడా సీఎం అధికారులను ఆదేశించారు.

ప్రమాద ఘటనకు సంబంధించిన తాజా సమాచారాన్ని ఎప్పటికప్పుడు తనకు నివేదించాలన్నారు.

విద్యార్థులకు ప్రతిభాపురస్కారాలు అందజేసిన కాప్స్ రాక్స్

గాజువాక, (విశాఖ సమాచారమ్): కాప్స్ రాక్స్ విశాఖ అడ్మిన్స్ నవీన్ ఆధ్వర్యంలో విశాఖ పాస్ పోర్టు ఆఫీసు దరి హేమ ఫంక్షన్ హాల్ లో 250 మంది కాపు తెలగ తూర్పుకాపు బలిజ కులాలకు చెందిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేసారు. కార్యక్రమానికి అతిదిగా పాల్గొన్న కేఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ పదవ తరగతిలో ఐదువందలకు పైగా మార్కులు సాదించిన విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో వారిని తల్లితండ్రుల సమక్షంలో ఘనంగా సత్కరించి భవిష్యత్‌లో ఉన్నత చదువులు చదివి కాప్స్ రాక్స్ వంటి స్వచ్ఛంద సంస్థలకు సహాయం చేసే స్థాయికి ఎదగాలని వారికి చెప్పామని అన్నారు. 2015 లో ముప్పై మందితో పోలీసు అధికారి శివబాస్కర్ సేవా దృక్పథంతో మొదలుపెట్టిన సంస్థ నేడు ప్రపంచ వ్యాప్తంగా పది లక్షల మంది సభ్యులతో నిరంతరం పలు సేవలు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పంచకర్ల సందీప్ ,గాటూరు శంకరరావు ,ఏపి మూర్తి,నిర్వాహకులు రాజు పాతు,మహేష్,లాయర్ కళావతి తదితరులు పాల్గొన్నారు.

Dr. R. SIVAJI *Ph.D., Infertiligist*

Senior Ayurvedic Physician.
Research Scientist Drug Discovery & Development.
Regd. No.

Vidyacharya : BAMS All India Ayurveda, Vidyapeeth (University) Delhi.
Ph.D : Medical Science for Organopathi for Reproductive Genetics, T.W University, U.K.
(Ph.D) : Triforce for Immunity Himalayan University, Arunachal Pradesh
M.S : Master of Science in Counselling & Pphysiotherapy IPMS, Mumbai
M.Phil : Master of Philosophy- Medical Plants (T.G.O. University) Nagaland
M.Phil : Master of Philosophy- Medical Relations in Fertility Elilmu University, Sikkim.
(C.C.R.G.): Certificate Course in Reproductive Genetics) Maharashtra University of Health Science (Nasik)
C.G.O.: Certificate Course in Gynaecology & Obstetrics, IHSM- Mumbai.

Founder & Publisher | **SANTANA DARSHINI (Monthly Medical Magazine) CHATRAPATI (Weekly News paper)**

TRIFORCE® ట్రైఫోర్సు®

(ట్రైఫోర్సు అంటే వ్యాధి నిరోధకం ట్రైఫోర్సు అంటే వ్యాధి హరణం)

ట్రైఫోర్సు మూడు నెలలు వాడి మూడు నెలలు గ్యాప్ ఇస్తూ వాడుచుండేన నిత్య యవ్వనంతో సంపూర్ణ ఆరోగ్యంతో దీర్ఘకాలం జీవిస్తారు.

వ్యాధుల పేర్లు : 1) ఎముకల అసాధారణ పెరుగుదల 2) ఎసిడిటీ మరియు బర్న్ 3) అడినాయిడ్స్ 4) ఆప్తస్ 5) ఆంపెడిసైటిస్ 6) అఫోనియా 7) ఆర్థరైటిస్ 8) ఆజాస్పెర్మియా 9) ఆస్థెనోస్పెర్మియా 10) ఆస్తమా 11) అస్సైటిస్ 12) ఎముకల సమస్యలు 13) రొమ్ము క్యాన్సర్ 14) బ్లడ్ ట్యూమర్ 15) బ్లడ్ అండర్ గ్రోత్ 16) పైలోబియన్ ట్యూబ్స్ బ్లాకులు 17) స్థూలమైన గర్భాశయం 18 కంటిపుళ్లం 19) జటుబు మరియు కొరిజా తుమ్ములు 20) ముఖ క్యాన్సర్ 21) పెదవుల క్యాన్సర్ 22) పురుషనాళం క్యాన్సర్ 23) మలబద్ధకం 24) సెర్వైసిటీస్ 25) రద్ది 26) కన్నెప్పనల్ డిస్పెనోరియా నివారణలు 27) క్యాన్సర్ (అన్నిరకాలు) 28) కార్డియాక్ వ్యాధులు 29) చుండ్రు 30) డిస్పెప్సియా 31) డయాబెటిస్ ఇన్సిపిడస్ 32) డయాబెటిస్ మెల్లిటస్ 33) డిస్పెనోరియా 34) డిస్పెనోరియా స్పాస్మోడిక్ 35)గీ "ర్భాశయం యొక్కవిస్తరణ3 6)ఎక్స్టోసిస్ 3 7) ఎల్లారు ఒక్క ఎండోమెట్రియోసిస్ 3 8)ఎపిలిప్సీ 3 9)ఇసినోఫిలియా 40) ఎ.యన్.ఓ లో ఫిస్టులా 41) ఫైబ్రయోడ్స్ 42) గిడ్డినెస్ 43) గోయిటర్ 44) గాస్ట్రిటిస్ 45) గాస్ట్రిక్ అల్సర్ 46) కడుపులో గాస్ట్రిక్ బర్నింగ్ 47) గాల్ స్టోన్స్ 48) గోనేరియా 49) హిస్టీరియా 50) జుట్టు రాలడం 51) జుట్టు పెరుగుదల 52) హెమరాయిడ్స్ 53) రక్తస్రావం 54) పంధ్యత్వం 55) నపుంసకత్వము 56) జాండిస్ 57) లుకేమియా 58) ల్యూకోరేహా 59) రోమ్యులో గడ్డలు 60) లంబాగో 61) లిప్తసీ 62) ల్యూకోడెర్మా 63) మెనోరాగియా 64) ఋతుస్రావం 65) మెట్రోరాగియా 66) మిట్టెల్స్మెర్జ్ 67) మెనోపాజ్ 68) ఎండరాల వ్యాధులు 69) నాసల్ పాలిప్స్ 70) నెఫ్రోస్పెరిమియా 71) పాదాలలో నంబ్న 72) నరాల కణితులు 73) ఒటోర్హోయా 74) ఒటిగోస్పెర్మియా 75) ఓవేరియన్ ట్యూమర్ 76) ఉపాలినం 77) అండాశయం కణితి అనోపులేషన్ 78) ఓవేరియన్ సిస్ట్ 79) ఆస్టియోపోరోసిస్ 80) ఆస్టియో సార్కోమా 81) ఆస్టియో ఆర్థరైటిస్ 82) ఊబకాయం 83) పార్కిన్సన్ వ్యాధులు 84) కంటి మూతలు పక్షవాతం 85) ముఖం యొక్క పక్షవాతం 86) నాలుక పక్షవాతం 87) ప్రోస్టాటిటిస్ 88) యుక్తవయస్సు 89) పి.సి.డి.యస్ 90) పక్షవాతం (మొత్తం శరీరం) 91) సోరియాసిస్ 92) హిప్ కీళ్లలో రుమాటిక్ నొప్పి 93) మోకాళ్లఓ రుమాటిక్ నొప్పి (రుమటాయిడ్ ఆర్థరైటిస్) 94) పక్షవ్రణుకల వ్యాధులు 95) కిడ్నీలలో రాళ్ళు 96) స్క్లెరాటోలియా 97) సిఫిలిస్ 98) లైంగిక దుర్బలతలు 99) స్క్రెర్ కౌంట్ 100) లైంగికంగా సంక్రమించే వ్యాధులు 101) సర్వికల్ 102) సిండ్రోమ్స్ 103) చర్మ వ్యాధులు 104) వరూటికా 105) నాలుక క్యాన్సర్ 106) గొంతు క్యాన్సర్ 107) టాన్సిలిటిస్ 108) క్షయవ్యాధి 109) స్వరపేటిక యొక్క ట్యూబర్క్యులోసిస్ 110) కణితులు 111 112) దంతాల వ్యాధులు 113) గర్భాశయంలో కణితులు 114) టెస్టోస్టెరాన్ 115) బ్రాన్కైటిస్ దీనీజెస్ 116) గర్భాశయ స్టెరిలిటీ 117) బిలిరిగో 118) వాజినైటిస్ 119) వెరికోసిస్ 120) పెళుసుగా ఉండే గోర్లు.

పై వ్యాధులకు ట్రైఫోర్సును అనుపాన యోగములతో వాడిన ఆ వ్యాధులు తగ్గుతాయి. పై వ్యాధులకు మీరు వాడే మందులతోపాటు ట్రైఫోర్సు వాడిన ఆయా వ్యాధులు త్వరితముగా తగ్గుతాయి. ఆ వ్యాధులు తగ్గాక ట్రైఫోర్సును కొన్నాళ్ళు వాడిన ఆ వ్యాధులు తిరిగి రావు.

DISEASES NAMES : 1) Abnormal Growth Of Bones 2) Acidity And Burn 3) Adenoids 4) Aphthous 5) Appendicitis 6) Aphonia 7) Arthritis 8) Azoospermia 9) Asthenospermia 10) Asthma 11) Ascites 12) Bones Problems 13) Breash Cancer 14) Breash Tumor 15) Breast Undergrowth 16) Blocked Fallopian Tubes 17) Bulky Uterus 18) Cataract 19) Cold And Coryza With Sneezing 20) Cancer of Face 21) Cancer Of Lips 22) Cancer Of Rectum 23) Constipation 24) Cervicitis 25) Congestive 26) Constellational Dysmenorrhea Remedis 27) Cancer (Aal Types) 28) Cardiac Diseases 29) Dandruff 30) Dyspepsia 31) Diabetes Inspidus 32) Diabetes Mellitus 33) Dysmenorrhea 34) Dysmenorrhea Spasmodic 35) Nelargement Of Uterus 36) Exotosis 37) Endometriosis of Vulva 38) Epilepsy 39) Eosinophilia 40) Fistula In Ano 41) Fibroids 42) Giddiness 43) Goiter 44) Gastritis 45) Gastric Ulcer 46) Gastric Burning In Stomach 47) Gall Stones 48) Gonorrhea 49) Hysteria 50)Hiair Fall 51) Hair Growth 52) Hemarroids 53) Haemrrhage 54) Infertility 55) Impotency 56) Jaundice 57) Leukemia 58) Leukorreha 59) Lumps In Brest 60) Lumbago 61) Leprosy 62) Leucoderma 63) Menorrhagia 64) Menstruation 65) Metrorrhagia 66) Mitteleschmerz 67) Menopause 68) Muscle Diseases (Muscullar Dystrophy) 69) Nasal Polyps 70) Necrosperimia 71) Numbness In Feet 72) Nervous Tumors 73) Otorrhoea 74) Oligospermia 75) Ovarian Tumor 76) Oophorinum 77) Ovarian Tumor Anovulation 78) Ovarian Cyst 79) Osteoporosis 80) Osteosarcoma 81) Osteoarthritis 82) Obesity 83) Parknson Diseases 84) Paralysis of Eye Lids 85) Paralysis Of Face 86) Paralysis Of Tongue 87) Prostatitis 88) Puberty 89) Pcods 90) Paralysis (Whole Body) 91) Psoriasis 92) Rheumatic Pains In Hip Joints 93) Rheumatic Pains In Knees (Rheumatoid Arthritis) 94) Ribs Diseases 95) Stones In Kidnesys 96) Spoermatorrhoea 97) Syphilis 98) Sexual Disorders 99) Sperm Count 100) Sexualiyu Transmited Diseases 101) Salpingo 102) Syndromes 103) Skin Diseases 104) Sciatica 105) Tongue Cancer 106) Throat Cancer 107) Tonsillitis 108) Tuberculosis 109) Tuberculosis Of Larynx 110) Tumors 111) 112) Teeth Diseases 113) Tumors In Uterus 114) Testosterone 115) Transmitted Diseases 116) Uterus Sterility 117) Vitiligo 118) Vaginitis 119) Vericosis 120) Brittle Nails.

TRIFORCE® FORTE *for* **IMMUNITY**

ట్రైఫోర్సు® ఫోర్ట్
వ్యాధి నిరోధక శక్తికి

TRIFORCE INDIAN MEDICINE Tadepalligudem VATA PITTA KAPHA



TRIFORCE®
INDIAN MEDICINE

D.No. 2-17-3,Opp Railway Station, Mallisetty Vari Street, Tadepalligudem - 534101, West Godavari District, Andhra Pradesh

Mobile / WhatsApp / PhonePe : 9440104422

Land Phone : 08818 229789 Email : triforce1949@gmail.com. GSTIN :37ACJPR6074J3ZX, PAN:ACJPR6074J. Aadhar : 600361313510 Passport No.: M6058522.

రైల్వే నా బడ్జెటంటేది.. ఈ ప్రమాదం 21వ శతాబ్దపు అతి పెద్ద ఘటన

బాలేశ్వర్: ఒడిశాలో జరిగిన భారీ రైలు ప్రమాదం.. 21వ శతాబ్దపు అతిపెద్ద ఘటన అని పశ్చిమ్ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేర్కొన్నారు. అలాగే రైల్వే శాఖ తనకు బిడ్డతో సమానమని, దాని క్షేమం కోసం సూచనలు ఇవ్వడానికి సిద్ధమని తెలిపారు. ఇది రాజకీయాలు చేసే సమయం కాదని వ్యాఖ్యానించారు.

'నేను మూడుసార్లు రైల్వే మంత్రిగా పనిచేశాను. అప్పటి నుంచి నేను చూసిన వాటిలో 21వ శతాబ్దపు అతిపెద్ద ఘటన ఇది. ఇలాంటి కేసుల్లో రైల్వే సేఫ్టీ కమిషన్‌కు అప్పగించాలి. వారు విచారణ జరిపి, నివేదిక ఇస్తారు. అలాగే నాకు తెలిసినంత వరకు కోరమాండల్‌లో యాంటీ కొలిజన్ డివైస్ లేదు. అదే ఉండిఉంటే.. ఈ స్థాయి ప్రమాదం జరిగేది కాదు. చనిపోయిన వారిని వెనక్కి తీసుకురలేం. కానీ సాధారణ పరిస్థితులు నెలకొనేలా తక్షణ చర్యలు తీసుకోవడమే ఇప్పుడు మనముందున్న కర్తవ్యం. రైల్వే శాఖ రూ.10 లక్షల పరిహారం ప్రకటించింది. అలాగే బెంగాల్‌కు చెందిన వారికి ప్రభుత్వం తరపు నుంచి రూ.5 లక్షలు అందిస్తాం. సహాయక, పునరుద్ధరణ చర్యలు పూర్తయ్యే వరకు రైల్వే శాఖ, ఒడిశా ప్రభుత్వానికి సహకరిస్తాం. ప్రస్తుతం రైల్వేకు ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెట్టడం లేదు. ఆ శాఖ నాకు బిడ్డతో సమానం. దానిలోని లోటుపాట్లను సరిదిద్దేందుకు సూచనలు ఇవ్వడానికి నేను సిద్ధం'అని మమత అన్నారు.

ఈ రోజు ఉదయం ఘటనాస్థలానికి చేరుకున్న ఆమె రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ఇది రాజకీయాలు చేయడానికి సమయం కాదని వ్యాఖ్యానించారు.

FORTUNE VIEW PVT. LTD.
JOIN US FOR AN EXCLUSIVE
SOFT LAUNCH
ON SUNDAY, 4th JUNE
LUNCH FOLLOWS
SCAN for Location
YOUR DREAM PLOT AWAITS AT
GREEN WOODS
JP DARGAH, KOTHUR
RERA-APPROVED LAYOUT | SPOT REGISTRATION | EXCLUSIVE DEALS & DISCOUNTS | LOAN FACILITIES

SVVC REDSANDAL & AGRO FARMS PRODUCER COMPANY LIMITED PRESENTS
సామూహిక వ్యవసాయం సమభాగం అనే నినాదంతో
Sreenivas 9885517467
ఎర్రచందనం చెట్లతో పుష్కలిస్తాయి వర్షములు, శీతోష్ణం ప్రాంతంలో పెరుగు
తక్కువ పెట్టుబడి | ఎగుడు భూమి | అత్యధిక రాబడి
భూమి మీదనూ ఎర్రచందనం మొక్కలతో కంటిలో అంతర్భాగపని చేస్తున్న చక్కని పంట
★ ఒక పెట్టుబడితో 3 ఆదాయ మార్గాలు.★
1. భూమి విలువ పెరుగడం. 2. ఎర్ర చందనం ద్వారా ఆదాయం.
3. అంతర పంటల ద్వారా అదనపు ఆదాయం
ప్రతి సంవత్సరము కొలు ఐస్తుంది
OPENING OFFER 25 సెంట్లు, 100 ఎర్ర చందనం మొక్కలు ₹7,50,000/- ₹6,99,999/-
పెదారబ్బు పైప్లైన్ కి 0.8 కి.మీ లోపలంలో, హైవే 3 కి.మీ లోపలంలో
పెనుబరిక్కి, కొమరవోలుమెట్ట మండలాలు, ప్రకాశం జిల్లా.

క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8186030813

Looking for Builder/Developer.
10 Acres land available for sale Near Ghatkesar, Only for out rate or Half Development half Out rate. 3.5 Cr Per Acre, Inside ORR, Conservative Zone, Clear Title, Suitable for Villas, Suitable for Layout,
Further details contact me 8147212488

Lawsons bay colony New/old flats for sale
NEW
One flat for one floor Premium construction
Each flat 1700 SFT, 3 BHK
All flats facing East.
Car parking lift generator available.
Loan facility available.
Ready to occupy, Very reasonable price.
Lawsons bay colony
Second sales 10:45 SFT, 2 BHK, North facing, Lift car parking generator available, 5th floor, Contact me for further details.
Kadambari consultancy services
PSR Prabhu,
90 63 80 1556/ 8977901556

అద్భుతమైన కెరీర్ ప్లాన్
రెండు తెలుగు రాష్ట్రాలలో ఎనరు బిజినెస్ కమిషన్, +కార్ ఫండ్ ఎంపాస్ ఫండ్ +LCT పర్సనల్ ఎక్స్‌టెంటల్ పాలసీ +10 లక్షల ఫ్యామిలీ హెల్త్ ఇన్సూరెన్స్ ఎనలవారి కిరాణా కిట్ +మంత్లీ ఫీల్డ్ అలవెన్స్ +ప్రతివేలా కార్ అలవెన్స్ ఎంపంకరలకి అలవెన్సు +ఎర్రచందనం కటింగ్ చేసి అమ్మలిచ్చుడు మార్కెటింగ్ చేసిన వాళ్లకు కూడ ప్రతి యూనిట్ పై "వాటా" ఇలా ఎన్నో రకాల బెనిఫిట్స్ కలవు.
OUR LAYOUT S AT PRAKASAM, NELLORE DIST.
OFFICE IN VIJAYAWADA
K ESTATE
9000378889
8374239993
Send your name, place for more details

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు
Catering
హాలిక, హాసిని కేటరింగ్ & కుకింగ్
సంతోష్‌కుమార్ గారు
పెద్దగదిలి, సింహగిరి కాలనీ, విశాఖపట్నం
8985488221, 9494322601
All Function Catering (Veg) Order Taken

Gensets available from 5KVA to 1MVA Kirlosker KOEL authorized project dealer across AP&Telangana. Ping for more information about price.
The Associate services (Navimuki Group) Andhra&Telangana /wa.me/919948013444

FLAT for SALE
MVP colony, 1250/ 1160 SFT
2Flats for sale, 2BHK, 2years old,
Floring granite, cupboards, modular kitchen,car parking,lift, generator available. South/North. facing, UDS 40, For details contact
KADAMBARI consultancy services.
PSR Prabhu,
9063801556, 8977901556 (wats up number)

FOR SALE:
900 sft 2bhk flat with car parking. North facing 18 years old.
Jagannathapuram/ Akkayyapalem, Visakhapatnam.
Contact: Prabhakar 9848197197/Mahesh: 9346377999

INDIVIDUAL HOUSE FOR SALE AT MADURAWADA
SOUTH FACING House 6 years old. 255 sqyrds LRS PAID G+1 House with bike and car parking.
150 mtrs from HIGHWAY.
GROUND floor:: 2bhk with attached bathrooms
1st floor:: 3bhk with attached bathrooms.
NOTE* :: SOUTH WEST ROAD sole HIT kept Ganesh statue.
Cost:: LAKHS Negotiable...
Call:: 8688623665 for more details.

THE ART OF LIVING
అధిక ఉత్పత్తి మరియు ఆసక్తికరమైన కోర్సు
పెరటితోటల పెంపకం,కూరగాయలు, ఆకుకూరలు వ్యవసాయంపై శిక్షణా తరగతులు ప్రారంభం
ప్రాథమిక వనరులతో పెరటితోటల పెంపకంపై శిక్షణ, స్థిరమైన జీవనవిధానం
రిజిస్ట్రేషన్ తప్పనిసరి
aolt.in/699497
శ్రీ శ్రీ పెరటితోటల పెంపకంపై శిక్షణాతరగతులు
తే 08-06-2023 బి నుండి
తే 10-06-2023 బి వరకు
ఉ 10.00 గం.ల నుండి మ 2.00 గం.ల వరకు
వేదిక: శ్రీ భాస్కర సహజ మరియు సేంద్రీయ వ్యవసాయ కార్యాలయం
న్యూ కాలనీ, శ్రీకాకుళం
సెల్:9490566553
దార్లపూడి రవి 8639456848

PLOT FOR SALE
PADMANABHAM MAIN JUNCTION, [BOOGAPURAM AIRPORT LOCATION]
(EAST & WEST FACING PLOTS)
40FEET ROADS
PLOT SIZES : 30X45 = 150 SQ YARDS
TOTAL SIZES : 90X90 = 900 SQ YARDS
PER SQ YARDS : 5000 /- ONLY
URGENT SALE 6PLOTS ONLY AVAILABLE
9885093091

పాఠకులకు హెచ్చరిక
విశాఖ సమాచారమ్ తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదవి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
సెల్: 8186030813

WANTED DISTRIBUTERS
Fitearly
A food supplement powder to drink with milk to regain Energy. Purely without sugar and Very Very Tasty.
IQ Up-HG
A food supplement for school and college going GIRLS to Improve Memory power, Growth, balance Harmones and keep ENERGYTIC.
IQ Up-HB
An interesting and tasty food supplement for school and college going boys to improve concentration on study, sports, memory, IQ, fitness and keeps always ENERGYTIC.
These Three products are manufactured by shri Akella Subrahmanya Sharma, M.D., Herbindo pvt.ltd. Hyderabad.
* Marketing and Business promotion Support is offered for Distributors.
Minimum Investment :
Rs. 25,000/- Only
Atractive profits and lagre Sales assured.
Contact : 9393949345
S.V.Rao, Visakhapatnam

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8186030813.